VASANTH KUMAR
Director
QUALITY SERVICE SINCE 1997
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K. U.S.A., New Zealand)
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20, INDIA
: 91(40) 27628104, 27674007
: victoria.ashoknagar@gmail.com
: //www.victoriaoverseas.com
EDUCATION IN AUSTRALIA AAERI MEMBER
QEAC No. E334


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 329, పేజీలు - 08

శుక్రవారం, మార్చి 15, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati


MAHESH KUMAR KOVURY
CELL 9885624338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MENS'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

## యాదాద్రి ఆలయ ఈవోపై బదిలీ వేటు

**- ఆ వివాదం తర్వాత దిద్దుబాటు**



**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)** యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి గుడికి ప్రస్తుతం ఇన్‌చార్జ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈవో) రామకృష్ణా రావుపై ప్రభుత్వం బదిలీ వేటు వేసింది. ప్రోటోకాల్ విషయంలో నిర్లక్ష్యం చేశారని ఆలయ ఈవోని దేవాదాయ ధర్మాదాయ శాఖ బదిలీ చేసింది. యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి కొత్త ఈవోగా భాస్కర్ రావుని గురువారం తెలంగాణ ప్రభుత్వం నియమించింది. రెండు రోజుల క్రితమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న సంగతి తెలిసిందే. ఈ సమయంలో సీఎంకు, మంత్రులకు అక్కడి బ్రాహ్మణులు వేద ఆశీర్వచనం అందించారు. ఈ సమయంలో సీఎం, మిగతా మంత్రుల కంటే డిప్యూటీ సీఎం 6లో ▶

# రేవంత్ త్రిశూల వ్యూహం

**- బీఆర్ఎస్ వద్ద కౌంటర్ ఉందా.?**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ ఎంపీగా కవిత పేరు ఎందుకు బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ప్రకటించడం లేదంటూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నలు సంధించడం నిజామాబాద్ ఎంపీగా బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి పేరును బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ప్రకటించడం ఇప్పుడు చర్చాంశనీయంగా మారింది. భద్రాచలం పర్యటనలో రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చూస్తే చాలా ప్రశ్నలు తలెత్తుతాయి. నిజామాబాద్ ఎంపీ స్థానం అభ్యర్థి ఎవరు అని ఎందుకు టార్గెట్ చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు కవిత పేరు ఎందుకు ప్రకటించలేదు బీజేపీ ఎంపీ అర్వింద్ ను ఓడిస్తానని శపథం చేసిన కవిత ఎందుకు జిల్లా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు అంటు రేవంత్ బీఆర్ఎస్ పార్టీ చీఫ్ కేసీఆర్ కు పలు ప్రశ్నలు సంధిస్తూ రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. కుటుంబ పాలన అంటూ, కుటుంబ సభ్యులకే పదవులు అంటూ గత ఎన్నికల్లో పెద్ద ఎత్తున ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి ఇప్పుడు టికెట్ ఇవ్వాలని ఎందుకు కోరుకుంటున్నట్లు. రాజకీయ నాయకులు ఊరికే ఏదీ మాట్లాడరు. మాట్లాడారంటే ఆ మాటల వెనుక చాలా లోతైన విషయం ఉంటుంది. ఇలా రేవంత్ రెడ్డి మాట్లాడటం వెనుక మర్మం ఏంటన్నది తెలుసుకోవాల్సిందే.

**మాటల వెనుక మర్మం ఇదే**

సీఎం అయినా, ప్రతిపక్ష నేత అయినా, ఢిల్లీ లీడరైనా, గల్లీ లీడర్ అయినా రాజకీయ నేత గా మాట్లాడే ప్రతీ మాట వెనుక ఉండేది. రాజకీయ వ్యూహమే. సీఎం రేవంత్ రెడ్డి కూడా రాజకీయ వ్యూహంతోనే నిజామాబాద్ ఎంపీగా కవిత పేరు ప్రకటించండని సవాల్ విసరడం వెనుక ఉంది. గత పార్లమెంట్ 6లో ▶

### జమిలీ ఎన్నికలకు జై కొట్టిన

# కోవింద్ కమిటీ

**- రాష్ట్రపతికి నివేదిక**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** జమిలీ ఎన్నికల నిర్వహణపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ కీలక ప్రతిపాదనలు చేసింది. దీనికి సంబంధించిన నివేదికను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అందజేసిన కమిటీ జమిలీ ఎన్నికలకు జై కొట్టింది. మొదటగా లోక్‌సభ, శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని, ఆ తర్వాత వంద రోజుల వ్యవధిలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని కోవింద్ కమిటీ సిఫార్సు చేసింది. ఒకవేళ హంగ్ ఏర్పడితే అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాల్సి ఉంటుందని తెలిపింది. అనంతరం మరో ఐదేళ్లకు ఎన్నికలను మళ్లీ నిర్వహించాల్సి ఉంటుందని సూచించింది. తొలిసారి జరిగే జమిలీ ఎన్నికలకు అన్ని రాష్ట్రాల శాసనసభల కాలపరిమితి లోక్‌సభ ఎన్నికల తేదీ నాటికే ముగుస్తుందని స్పష్టం చేసింది. జమిలీ ఎన్నికలు నిర్వహించాలని కమిటీలో ఏకాభిప్రాయం వ్యక్తమైనట్టు పేర్కొంది. జమిలీ ఎన్నికల నిర్వహణ కోసం 6లో ▶

## మోసగాళ్లు మళ్లీ వస్తున్నారు

**- చంద్రబాబు, పవన్‌పై సీఎం జగన్ సెటైర్లు**




**నంద్యాల (ప్రశ్న న్యూస్)** టీడీపీ అధినేత చంద్రబాబు 2014లో మోసపూరిత హామీలిచ్చి అధికారంలోకి వచ్చారని ఇప్పుడు పవన్, బీజేపీతో కూటమితో మళ్లీ మోసం చేసేందుకు వస్తున్నారని సీఎం జగన్ మండిపడ్డారు. నంద్యాల జిల్లా బనగానపల్లెలో ఈబీసీ నిధుల విడుదల సందర్భంగా ఆయన ప్రతిపక్షాలపై తీవ్ర విమర్శలు చేశారు. మొత్తం 4,19,583 మంది ఖాతాల్లో రూ.629.37 కోట్లు బటన్ నొక్కి జమ చేశారు. 'మీ బిడ్డ మీకు ఎప్పుడూ మంచి చేసేందుకు అండగా ఉంటాడు.' అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, బీజేపీ నేతలు రాబోయే రోజుల్లో మరిన్ని మోసపూరిత హామీలతో మభ్య పెడతారని అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 'వారు ప్రతీ ఇంటికీ కేజీ బంగారం, బెంజ్ కారు ఇస్తామంటారు. అప్రమత్తంగా ఉండాలి. 6లో ▶

## 38 మంది గులాబీ నేతలపై కేసులు

**- కేసీఆర్ అన్న కొడుకుపై పోలీస్ కేసు**

**- కోట్లు కురిపించే భూమి కబ్జా**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిపై రేవంత్ రెడ్డి సర్కార్ ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలోనే ధరణి పోర్టల్‌ను అడ్డం పెట్టుకుని గులాబీ నేతలు పెద్ద ఎత్తున భూములను తమ పేరుపై రాపించుకున్నారని ధరణి కమిటీ వెల్లడించిన నేపథ్యంలో భూకబ్జాలకు పాల్పడిన వారిపై ఉక్కుపాదం మోపేందుకు సర్కార్ సిద్ధమైంది. అయితే ఈ నేపథ్యంలోనే మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్న కొడుకు కన్నారావుపై పోలీసు కేసు నమోదైంది. కోట్లు కురిపించే భూమిని కబ్జా చేసినందుకు గానూ పోలీసులు కన్నారావుతో పాటు 38 మంది బీఆర్ఎస్ నేతలపై కేసులు నమోదు చేశారు. దీంతో ఈ భూకబ్జా విషయం ఇప్పుడు సంచలనంగా మారింది. రంగారెడ్డి జిల్లా అధిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రెండు ఎకరాల భూమిని కబ్జా చేసేందుకు కన్నారావు.. అతని అనుయాయులు ప్రయత్నించినట్టు బాధితులు పోలీసులను ఆశ్రయించారు. ఈ విషయంపై ఓఎస్ఆర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు సైబరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇదే సమయంలో కన్నారావుతో పాటు భూకబ్జాలకు పాల్పడిన మరో 38 మంది బీఆర్ఎస్ నేతలపై కూడా పోలీసులు కేసులు నమోదు చేశారు. భూ యాజమానులు తమ స్థలానికి ఫెన్సింగ్ వేస్తే దాన్ని 6లో ▶

### పిఠాపురం నుంచి

# పవన్ కళ్యాణ్ పోటీ

**- స్వయంగా ప్రకటించిన పవన్ కళ్యాణ్ - ఎంపీగా పోటీచేయడంపైనా కీలక వ్యాఖ్యలు**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎక్కడ నుంచి పోటీ చేస్తారనే అంశంలో సస్పెన్స్ వీడింది. ఇన్ని రోజులూ పవన్ ఎక్కడి నుంచి పోటీ చేస్తారో అంటూ ఎదురు చూసిన జనసైనికుల నిరీక్షణకు తెరపడింది. వచ్చే ఎన్నికల్లో కాకినాడ జిల్లా పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నట్టు పవన్ కళ్యాణ్ ప్రకటించారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో జరిగిన జనసేన ఆవిర్భావ సభ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన పవన్ కళ్యాణ్ వచ్చే ఎన్నికల్లో పిఠాపురం నుంచి బరిలోకి దిగుతున్నట్లు ప్రకటించారు. అలాగే ఎంపీగా పోటీచేసే విషయంలోనూ క్లారిటీ ఇచ్చారు. తనకు ఎమ్మెల్యేగా పోటీ చేయాలని ఉందని చెప్పిన పవన్ ఎంపీ ఆలోచన ప్రస్తుతానికి లేదని అన్నారు. మరోవైపు 2024 ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ భీమవరం, లేదా గాజువాకలలో ఏదో ఒక చోట నుంచి బరిలో ఉంటారనే ప్రచారం జరిగింది. అలాగే కాకినాడ నుంచి ఎంపీగా పోటీ చేస్తారనే వార్తలు వచ్చాయి. చివరకు కాకినాడ జిల్లాలోని పిఠాపురం వైపు జనసేనాని మొగ్గు చూపారు. పవన్ 6లో ▶

### టీడీపీ అభ్యర్థుల

# రెండో జాబితా విడుదల

**- 34 మందితో రెండో లిస్టు విడుదల**

**- మరో 16 స్థానాలు పెండింగ్**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** తెలుగు దేశం పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల రెండో జాబితాను విడుదల చేసింది. 34 మందితో రెండో జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో దాదాపుగా ప్రస్తుత ఇంఛార్జ్‌లకు అవకాశం ఇచ్చారు టీడీపీ అధినేత చంద్రబాబు. అయితే కొన్ని నియోజకవర్గాల్లో అనూహ్యంగా సీనియర్ నేతలకు కాకుండా వారసులకు టికెట్లు కేటాయించడం విశేషం.గురువారం విడుదలైన టీడీపీ రెండో జాబితాలో ఉన్న పేర్లలో బొగ్గు రమణమూర్తి (నరసన్నపేట), పల్లా శ్రీనివాసరావు (గాజువాక), కేఎస్ఎన్ రాజు(చోడవరం), పైలా ప్రసాద్ (మాడుగుల), వరుపుల సత్యప్రభ (ప్రత్తిపాడు), వాసంశెట్టి సుభాష్ (రామచంద్రపురం), గోరంట్ల బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి రూరల్), మిర్యాల శిరీష (రంపచోడవరం), ముప్పిడి వెంకటేశ్వరరావు (కొవ్వూరు), చింతమనేని ప్రభాకర్ (దెందులూరు) ఉన్నారు. అలాగే ఈ జాబితాలో మద్దిపాటి వెంకటరాజు (గోపాలపురం), భాష్యం ప్రవీణ్(పెదకూరపాడు), పిడుగురాళ్ల మాధవి (గుంటూరు వెస్ట్), మొహమ్మద్ నజీర్ (గుంటూరు ఈస్ట్ ), యరపతినేని శ్రీనివాసరావు (గురజాల), ఇంటూరి నాగేశ్వరరావు (కందుకూరు), కందుల నారాయణరెడ్డి (మార్కాపురం), ముత్తుముల అశోక్ రెడ్డి(గిద్దలూరు), ఆనం రామనారాయణరెడ్డి(ఆత్మకూరు), వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి (కోవూరు), కురుగొండ్ల లక్ష్మిప్రియ (వెంకటగిరి), పుత్తా చైతన్యరెడ్డి (కమలాపురం), వరదరాజులరెడ్డి(ప్రొద్దుటూరు), గిత్తా జయసూర్య (నందికొట్కూరు) ఉన్నారు. అలాగే ఈ లిస్టులు జయనాగేశ్వరరెడ్డి (ఎమ్మిగనూరు),రాఘవేంద్ర రెడ్డి (మంత్రాలయం), పల్లె సింధూరారెడ్డి (పుట్టపర్తి), కందికుంట యశోదా దేవి (కదిరి), షాజహాన్ బాషా ( మదనపల్లె), చల్లా రామచంద్రారెడ్డి (పుంగనూరు), పులివర్తి నాని 6లో ▶

## మల్లన్న బాంబు పేల్చేలా ఉన్నాడు


**- అల్లుడు, కొడుకుతో కలిసి డీకేతో భేటీ**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** లోక్ సభ ఎన్నికల వేళ బీఆర్ఎస్‌కు షాకుల మీద షాకులు తగులుతున్నాయి. ఒక్కొరి వెంట ఒకరు కారు దిగుతూ హస్తంతో దోస్తీ కడుతున్నారు. ఎలాంటి లీకులు లేకుండానే డైరెక్టుగా కాంగ్రెస్ కండువా కప్పుకుంటూ గులాబీ బాస్ కేసీఆర్‌కు ఝలక్ ఇస్తున్నారు. ఇప్పటికే పలువురు సిట్టింగ్ ఎంపీలతో పాటు మాజీలుగా మారిన పలువురు కీలక నేతలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అయితే ఇప్పుడు సిట్టింగ్ ఎమ్మెల్యేల వంతు వచ్చినట్టు వార్తలు వైరల్ అవుతున్నాయి. కాగా బీఆర్ఎస్‌లో సెంటర్ ఆఫ్ అట్రక్షన్‌గా మారిన మాజీ 6లో ▶

## తిరుపతి జిల్లాలో భూప్రకంపనలు

**- భయపడిపోయిన స్థానికులు - రిక్టర్ స్కేలు మీద 3.9గా నమోదు**



**తిరుపతి (ప్రశ్న న్యూస్)** తిరుపతి, నెల్లూరు జిల్లాలో గురువారం రాత్రి భూమి కంపించింది. పలు ప్రాంతాల్లో భూ ప్రకంపనలు సంభవించాయి. దీంతో ప్రజలంతా భయపడిపోయారు. ఇళ్లల్లో నుంచి బయటకు పరుగులు తీశారు. సూళ్లూరుపేట, దొరవారి సత్రం, నాయుడుపేట మండలాల్లో గురువారం రాత్రి 8.40 నిమిషాల సమయంలో కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది . భూ ప్రకంపనలతో భయపడిన స్థానికులు ప్రాణ భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. భూ ప్రకంపనలతో కొన్నితోట్ల ఇళ్లల్లోని సామాన్లు కింద పడ్డాయి. మరికొన్ని చోట్ల సిమెంట్ రోడ్లకు బీటలు వారినట్లు స్థానికులు 6లో ▶

### సీఏఏ చట్టం ముస్లింలకు

# వ్యతిరేకం కాదు

**- వెనక్కి తీసుకునే అవకాశమే లేదు**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశవ్యాప్తంగా పౌరసత్వ సవరణ చట్టం అమలు రగడ నడుస్తోంది. సీఏఏపై వెనక్కి తగ్గేదే లేదని కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కార్ తేల్చి చెబుతుండగా అధికారంలోకి వస్తే సీఏఏను రద్దు చేస్తామని ప్రతిపక్ష ఇండియా కూటమి నేతలు చెబుతున్నారు. ఈ క్రమంలోనే లోక్‌సభ ఎన్నికలకు ముందు దేశంలో ఈ పౌరసత్వ సవరణ చట్టం తీవ్ర దుమారం రేపుతోంది. అయితే ఈ సీఏఏపై ఇంత వ్యతిరేకత రావడానికి ప్రధాన కారణం ముస్లిం శరణార్థులకు భారత పౌరసత్వం కల్పించకపోవడమే. ఈ క్రమంలోనే కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ముస్లిం శరణార్థులు కూడా భారత పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. అయితే వారికి పౌరసత్వం ఇవ్వాలా వద్దా అనే దానికి ఒక ప్రత్యేకమైన విధానం ఉందని తెలిపారు. తాజాగా ఓ నేషనల్ మీడియా ఇంటర్వ్యూలో మాట్లాడిన అమిత్ షా ముస్లిం శరణార్థులకు భారత పౌరసత్వం ఇవ్వడం గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. ముస్లింలు కూడా భారత పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. అందుకోసం రాజ్యాంగంలో ఒక ప్రత్యేక నిబంధన కూడా ఉందని స్పష్టం చేశారు. వారు కూడా భారత పౌరసత్వం కోసం అప్లై చేసుకోవచ్చని వెల్లడించారు. అయితే జాతీయ భద్రత సహా ఇతర కీలక అంశాలను పరిగణలోకి తీసుకుని వారికి పౌరసత్వం ఇవ్వాలా వద్దా అనే విషయంపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తేల్చి చెప్పారు.ఇక కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకువచ్చిన ఈ పౌరసత్వ సవరణ చట్టం ముస్లింలకు వ్యతిరేకం కాదని అమిత్ షా మరోసారి స్పష్టం చేశారు. సీఏఏపై 6లో ▶

# విద్యార్థులు సామాజిక స్పృహను పెంపొందించుకోవాలి

**- జర్నలిజం అవగాహన సదస్సులో సీనియర్ జర్నలిస్ట్ తోటమళ్ల బాలయోగి**



భద్రాచలం (ప్రశ్న న్యూస్)ఉన్నత విద్య చదువుతున్న డిగ్రీ విద్యార్థులు సామాజిక స్పృహని కలిగి ఉండాలని ప్రముఖ సీనియర్ పాత్రికేయులు తోటమల్ల బాలయోగి పిలుపునిచ్చారు. భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు జర్నలిజంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ప్రజాస్వామ్య విజయవంతానికి మీడియా ఎంతో దోహదపడుతుందన్నారు. మీడియా లేని ప్రజాస్వామ్య వ్యవస్థ కర్ణుడు లేని భారతం వంటిదని ఆయన అభిప్రాయపడ్డారు. డిగ్రీ, పీజీ స్థాయిలో జర్నలిజం కోర్సులు ప్రవేశపెట్టడం అభినందనీయమన్నారు. వీటి ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు దొరుకుతాయని వెల్లడించారు. వార్త సేకరణ, ప్రజెంటేషన్ తదితర అంశాలపై ఆయన అన్ని కోణాల్లో విశదీకరించారు. జర్నలిజంపై విద్యార్థుల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేశారు. భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్ ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు తోటమల్ల బాలయోగిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డి భద్రయ్య, తెలుగు డిపార్ట్మెంట్ అధ్యాపకులు రాంబాబు, జాయ్ కిరణ్, వీరన్న, సుధాకర్, రమణ గారు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాఠశాల వార్షిక దినోత్సవం



కోయిలకొండ (ప్రశ్న న్యూస్) పాఠశాల వార్షిక దినోత్సవం అనేది గత సంవత్సర విజయాలను నెమరువేసుకుంటు జరుపుకునే గొప్ప కార్యక్రమమని కోయిలకొండ మండల పరిధిలోని



సూరారం గ్రామ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లీకార్జున్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మాట్లాడుతు విద్యార్థులు, సిబ్బంది అధ్యాపకులకు చాలా ముఖ్యమైన రోజని అన్నారు. అనంతరం ఉపాధ్యాయుడు బి.రాంమోహన్ మాట్లాడుతు ఇది సంవత్సరపు విజయాలను ప్రతిబింబించే భవిష్యత్తు కోసం ఎదురుచూడాల్సిన సమయమని అన్నారు. పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలుకుతు ప్రతి విధ్యార్థి బంగారు భవిష్యతుకు బాటలు వేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాలలో వేదికపై పిల్లలు చేసిన వినోదంతో ఆహ్వానితులు ఆనందాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కరుణకర్ రెడ్డి, చంద్రప్రకాష్ రెడ్డి, కిషన్, వెంకట్రాముడు, జగదీశ్వర్ రెడ్డి, నాగరాజు,సత్యనారాయణ, మణెమ్మ, సంతోష్ జీ ప్రాథమిక పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు ప్రేమకుమారి, ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## అంతర్జాతీయ కిడ్నీ దినోత్సవం

**- జిజిహెచ్ వైద్యులు, డయాలసిస్ సిబ్బంది**



నిజామాబాద్(ప్రశ్న న్యూస్) ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నిజామాబాదులో డ??యాలసిస్ సెంటర్లో అంతర్జాతీయ కిడ్నీ దినోత్సవంను ఆస్పత్రి సిబ్బంది కేక్ కట్ చేసి వేడుకగా జరుపుకున్నారు. తరువాత ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ప్రతిమారాజ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి నెల 2 వ గురువారం కిడ్నీ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని, ప్రపంచవ్యాప్తంగా మూత్రపిండాల ప్రాముఖ్యతను అలాగే మూత్రపిండ సంబంధిత ఆరోగ్య సమస్యలపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ఈ కిడ్నీ దినోత్సవాన్ని 2006లో ప్రారంభించారని తెలిపారు. ఈ సందర్భంగా రోగులందరు, సౌకార్యాలు బాగునాయని సూపరింటెండెంట్ కి వైద్యులు కి,ఇతర సిబ్బందికి అభినందనలు తేలిపారు. ఈ కార్యక్రమంలో డా. హరికృష్ణ రెడ్డి, డా. మను,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ నీలకంఠం



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )స్థానిక మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను మండల విద్యాధికారి శ్రీ ఎస్ నీలకంఠం ఆకస్మికంగా పర్యవేక్షణ చేశారు. పోతంశెట్టిపల్లి ఎక్స్ రోడ్ ప్రాథమిక పాఠశాలను పర్యవేక్షణ చేయడం జరిగింది.విద్యార్థుల యొక్క భాషా సామర్థ్యాలను గణితసామర్థ్యాలను అడిగితెలుసుకున్నారు. పాఠశాల ఎఫ్ఎల్ఎన్ మరియు ఎఫ్ఎ 3 ఎఫ్ఏ 4 రికార్డులను తనిఖీ చేశారు. యుపిఎస్ అప్పాజీపల్లి పాఠశాలలో పర్యవేక్షణలో భాగంగా 1-7 తరగతి విద్యార్థుల యొక్క ఆంగ్లం గణితం ప్రగతిని పర్యవేక్షించారు. అనంతరం ఉపాధ్యాయుల యొక్క రిజిస్టర్లు మరియు విద్యార్థుల యొక్క రిజిస్టర్ లను ఎఫ్ఏ 3, ఎఫ్ఏ 4 రికార్డులను పరిశీలించారు. డైట్ శిక్షణలో భాగంగా పాఠశాలకి వచ్చిన ఛాత్రోపాధ్యాయులకు విద్యావిషయక సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే అలా చేశా

**- ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రణీత్ రావు కీలక విషయాలు వెల్లడి**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అరెస్టైన స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు విచారణలో కీలక విషయాలు వెల్లడించినట్లు సమాచారం. అప్పటి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే తాను అలా చేశానని ఆ డేటాను కూడా ధ్వంసం చేశానని ఆయన చెప్పినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఆయన్ను మరోసారి కస్టడీలోకి తీసుకుని విచారించాలని ప్రత్యేక టీం భావిస్తోంది.

**- ప్రణీత్ రావు ఏం చెప్పారంటే.?**

'అప్పటి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతిపక్ష నేతలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, మీడియా, రియల్ ఎస్టేట్ పెద్దలకు సంబంధించిన ఫోన్లను ట్యాప్ చేశా. ఈ సమాచారాన్ని అప్పటి ఎస్పీ స్థాయి అధికారుల నుంచి ఎస్ఐబీ చీఫ్ వరకూ అందరికీ అందజేశాను. కొందరు నేతలు, ప్రజా ప్రతినిధులు, అధికారుల కుటుంబ సభ్యుల ఫోన్లను కూడా ట్యాప్ చేశాను. చాలామంది అధికారులు, ప్రజా ప్రతినిధుల వాట్సాప్ ఛాటింగ్స్ పై నిఘా పెట్టాను. ఫోన్ ట్యాపింగ్ సమాచారాన్ని అధికారులకు ఇచ్చా. అప్పటి ఎస్ఐబీ మాజీ చీఫ్ ఆదేశాలతో మొత్తం డేటాను ధ్వంసం చేశాను. సెల్ ఫోన్స్, హార్డ్ డిస్కులతో పాటు వేలాదిగా పత్రాలు ధ్వంసం చేశా.' అని ప్రణీత్ రావు విచారణలో వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు.

**- మరోసారి విచారించేందుకు సిద్ధం**

ప్రస్తుతం చంచల్ గూడ జైలులో 14 రోజుల రిమాండ్ లో ఉన్న ప్రణీత్ రావును మరోసారి విచారించేందుకు ప్రత్యేక అధికారుల బృందం నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఆయన్ను వారం రోజుల కస్టడీకి ఇవ్వాలని పిటిషన్ లో కోరినట్లు తెలుస్తోంది. ప్రణీత్ రావు విచారణలో వెల్లడించిన అధికారులను విచారించేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

**- ఇదీ జరిగింది**

ఎస్ఐబీలోని ఎస్ఓటీ ఆపరేషన్ హెడ్‌గా ఉన్న సమయంలో డీఎస్పీ ప్రణీత్‌రావు రాజకీయ నాయకులు, ఎన్జీవోలు, పౌర హక్కుల నేతలతో పాటు మావోయిస్టులు, ఉగ్రవాద కార్యకలాపాలను పర్యవేక్షించారు. ఈ క్రమంలో ఆయన అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపణలు వచ్చాయి. తెలంగాణ అసెంబ్లీ ఫలితాల రోజు రాత్రి 9 గటల సమయంలో ఆయన లాగర్ రూమ్‌కు వెళ్లి హార్డ్ డిస్క్‌లతోపాటు డాక్యుమెంట్లను ధ్వంసం చేశారు. ఆ సమయంలో ఎస్ఓటీ లాగర్ రూమ్ సీసీ కెమెరాలను ఆఫ్ చేయించారు. దాంతో ఆయన రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఫోన్ల ట్యాప్ చేశారని ఆరోపణలకు పట్టు చిక్కినట్లయింది. లాగర్ రూమ్‌లో ఫోన్ ట్యాపింగ్ కు సంబంధించి ఎలాంటి ఆనవాళ్లు లేకుండా చేసి వెళ్లిపోయారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అప్పటి ప్రతిపక్ష నేతలైన కాంగ్రెస్, బీజేపీ నేతల ఫోన్లను ప్రణీత్ రావు ట్యాపింగ్ చేశారని ఆరోపణలు వచ్చాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పోలీస్ శాఖ ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు చేపట్టింది. కేసు దర్యాప్తు వేగవంతం చేసిన పోలీసులు మార్చి 12న రాత్రి సిరిసిల్ల జిల్లాలోని ఆయన నివాసంలోనే ఆయన్ను అరెస్ట్ చేశారు. అక్కడి నుంచి రాత్రికి రాత్రే ఆయన్ని హైదరాబాద్‌కు తరలించారు.

**- పక్కా ఆధారాలతో..**

ఫోన్ల ట్యాపింగ్‌కు సంబంధించి ప్రభుత్వం కీలక ఆధారాలను సేకరించిన అనంతరం చర్యలకు సిద్ధమైంది. ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు పాత్రపై ఆధారాలు సేకరించిన తరువాతే అరెస్ట్ చేశామని పోలీసులు స్పష్టం చేశారు. ఎస్ఐబీ లాగర్ రూమ్‌లో హార్డ్ డిస్క్‌లు ధ్వంసం చేసి, ఆ తరువాత నుంచి



ప్రణీత్‌రావు పక్కా ప్లాన్‌తో వ్యవహరించినట్లు పోలీసులు చెబుతున్నారు. గడిచిన నెలలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో డీసీఆర్‌బీలో రిపోర్ట్ చేసిన ఆయన.. అక్కడ జాయిన్ అయిన రెండు రోజులకే సిక్ లీవ్ పెట్టారు. కాగా, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కీలక ఆధారాలు లభ్యం కావడంతో ప్రణీత్ రావును డీఐజీ రవి గుప్త సస్పెండ్ చేశారు. సస్పెన్షన్‌కు వారం రోజులు ముందు నుంచే డీసీఆర్‌బీకి ప్రణీత్ రావు వెళ్లలేదని సమాచారం. సిరిసిల్ల హెడ్‌క్వార్టర్ విడిచి వెళ్లరాదని సస్పెన్షన్ ఉత్తర్వుల్లో పేర్కొన్నప్పటికీ ఆయన తప్పించుకుని తిరుగుతున్నట్టు తేలింది.




# అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు

**జిహెచ్ఎంసి నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు: ఏసిపి రజిత**



ప్రజాప్రశ్న

లంచాలు ఇచ్చుకో అక్రమ నిర్మాణాలు చేసుకో

సీతాఫలమండి (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో జిహెచ్ఎంసి నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేస్తే సహించేది లేదని ఏసీపీ రజిత పేర్కొన్నారు. ప్రజా ప్రశ్న దినపత్రికలో లంచాలు ఇచ్చుకో అక్రమ నిర్మాణాలు చేసుకో అన్న కథనంపై ఏసీపి రజిత స్పందించి అక్రమ నిర్మాణం కూల్చివేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలను కూల్చి వేస్తామని జిహెచ్ఎంసి నియమ నిబంధనలకు అనుకూలంగా నిర్మాణాలు చేసుకోవాలని సూచించారు. నిబంధనలను ఎవరు అతిక్రమించిన రాజకీయ నాయకుల పేరుతో ప్రజాప్రతినిధుల పేరుతో ఇష్టారాజంగా అక్రమ నిర్మాణాలు చేస్తే సహించేది లేదన్నారు. పత్రికలలో కథనాలు వచ్చిన స్థానికుల నుండి ఫిర్యాదులు వచ్చిన కచ్చితంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కూల్చివేతలో సెక్షన్ ఆఫీసర్ సరిత, చైన్ మెన్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.





# నిజామాబాద్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్



ధర్పల్లి (ప్రశ్నన్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో పటాకులు పేల్చి ,స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నిజామాబాద్ పార్లమెంటు స్థానానికి దమ్మున్న లీడర్ భాజిరెడ్డి గోవర్ధన్ ను నిలిపిన కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలియజేసిన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది జిల్లాలోని పేరు ఉన్న నాయకుడు బాజిరెడ్డి గోవర్ధన్ అందుకే ఆయన గెలుస్తాడని నమ్మకంతో బీఆర్ఎస్ రాష్ట్ర అధినేత కేసిఆర్ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో నిజాంబాద్ నుంచి ఎంపీగా బాజిరెడ్డికి టికెట్ ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా ఆయన గెలుపును ఎవరు కూడా అడ్డుకోలేరు మేమందరం ముందు ఉన్న తప్పిదాలను నెమరు వేసుకుంటూ ఆ తప్పులు మళ్ళీ జరగకుండా చూసుకుంటామని చూసుకొని బాజిరెడ్డి గోవర్ధన్ ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రాజపాల్, సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి, బి.యన్.రెడ్డి, గోపాల్, సురేందర్ గౌడ్, సొసైటీ డైరెక్టర్ పోతరాజు, నజీర్, మసీద్, ఎస్పీ మహిపాల్, తదితరులు పాల్గొన్నారు

# కార్పొరేషన్లతో సామాజిక న్యాయం

**- మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హఫీజొద్దీన్**



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) రేవంత్ సర్కార్ కార్పొరేషన్ల ఏర్పాటుతో సామాజిక న్యాయానికి శ్రీకారం చుట్టిందని మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హఫీజొద్దీన్ పేర్కొన్నారు. కార్పొరేషన్లతో కులాల వారీగా న్యాయం చేకూరుతుందన్నారు. వెనకబడిన వర్గాలకు పెద్దపీట వేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వం హామీ ఇచ్చి మర్చిపోయిందని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం చెప్పిన, చెప్పని హామీలను సైతం అమలు చేస్తోందన్నారు. ఈ ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులున్నాయని, పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో గెలుస్తామన్నారు.

## సంపాదకీయం

# బెంగళూరులో నీటి సంక్షోభం

బోర్లు అడుగంటాయి. చెరువులు ఎండిపోయాయి. నదులు పిల్ల కాలువలను తలపిస్తున్నాయి. ఇప్పట్లో వర్షాలు కురిసే అవకాశం లేదు. ఉన్న భూగర్భ జలాలు రోజురోజుకు పడిపోతున్నాయి. ఇలాంటి సమయంలో అక్కడి ప్రభుత్వానికి ఏం చేయాలో అర్థం కావడం లేదు. తెరపైకి అనేక నిబంధనలు తీసుకొచ్చింది. వాటర్ సర్వీసింగ్ సెంటర్లను మూసివేసింది. నీళ్లను అడ్డగోలుగా వాడితే జరిమానా విధిస్తామని హెచ్చరించింది. అయినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. తాగే నీటికి కటకట.. స్నానం వారానికి ఒక్కసారే.. ఇది ప్రస్తుతం దేశ ఐటీ రాజధాని బెంగళూరులో నెలకొన్న పరిస్థితి.మార్చి నెలలోనే బెంగళూరు వాసులు నీళ్ల కోసం ఆర్తనాదాలు పెడుతున్నారంటే.. ఇక ఏప్రిల్, మే నెలల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. బోర్లు ఎండిపోవడంతో బెంగళూరులో నీటి సంక్షోభం తీవ్ర రూపు దాల్చింది. స్థానికులు అవసరాల కోసం ట్యాంకర్లను ఆశ్రయిస్తున్నారు. ఇదే సమయంలో ట్యాంకర్ నిర్వాహకులు అడ్డగోలుగా చార్జీలు వసూలు చేస్తున్నారు. గతంలో ఒక ట్యాంకర్ 600 నుంచి 1000 వరకు లభ్యమయ్యేది. కానీ ఇప్పుడు ఆ ధర ఏకంగా రెండు వేలకు పెరిగిందంటే అక్కడ పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ధరలు తగ్గించాలని హెచ్చరించడంతో ట్యాంకర్ నిర్వాహకులు నగరానికి రావడమే మానేశారు. దీంతో ప్రజలు అవసరాల కోసం ఆర్.ఓ ప్లాంట్ల మీద ఆధారపడుతున్నారు. అక్కడ కూడా ఒక్కొక్కరికి ఒక్కో క్యాన్ మాత్రమే ఇస్తున్నారు. ప్లాంట్ల వద్ద భారీగా క్యూ ఉండటంతో, నీటి కోసమే గంటలపాటు నిలబడాల్సి వస్తోందని బెంగళూరు నగరవాసులు అంటున్నారు. స్నానం చేయడానికి, వంట చేసుకోవడానికి తగినంత నీరు కూడా లభించడం లేదని వారు వాపోతున్నారు. వంట చేసుకోవడానికి కార్పొరేషన్ నీటిని కాచి, వడపోసి వినియోగిస్తున్నామని చెబుతున్నారు.. గత మూడు నెలలుగా తాము ఈ ఇబ్బంది పడుతున్నామని.. బెంగళూరు నీటి సరఫరా, సీవరేజ్ బోర్డు (బీఎం డబ్ల్యూ ఎస్ఎస్ బీ) అధికారులకు ఫోన్ చేసిన పట్టించుకోవడంలేదని అంటున్నారు.. నీటి కరువు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో నన్ను వైట్ ఫీల్డ్ లోని ఓ హౌసింగ్ సొసైటీ కఠిన నిర్ణయం తీసుకుంది.. నీటి వినియోగాన్ని 20% తగ్గించకుంటే 5000 వరకు జరిమానా విధిస్తామని హెచ్చరించింది.తాగునీటి కరువు నేపథ్యంలో.. ప్రైవేటు వాటర్ ట్యాంకర్లను స్వాధీనం చేసుకుంటామని ఉప ముఖ్యమంత్రి శివకుమార్ హెచ్చరించారు.. సమస్య పరిష్కారానికి అన్ని వాటర్ ట్యాంకులు తమ వివరాలను బెంగళూరు నగరపాలక కార్యాలయంలో నమోదు చేసుకోవాలని కోరారు. లలో ఐదు రోజులు మాత్రమే స్నానం.. వంట చేయడానికి కూడా నీరులేక ఆన్‌లైన్ ఆర్డర్ చేసుకుని కడుపు నింపుకుంటున్నారు. ఇక త్రాగేతర పనుల కోసం శు ద్ధి చేసిన నీటిని ఎంతో పొదుపుగా వాడుకుంటున్నారు. కాంగ్రెస్ పాలిత కర్ణాటక రాజధాని బెంగళూరు నగర ప్రజల నీటి కష్టాలు ఇవి. అక్కడి నీటి సంక్షోభం తారా స్థాయికి చేరింది. గుక్కెడు తాగు నీటి కోసం ప్రజలు అల్లాడిపోతున్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల బోర్లు ఎండిపోవడంతో నగరంలో ఈ పరిస్థితి నెలకొంది. స్కూళ్లలో విద్యార్థులకు తాగడానికి కూడా నీరు దొరకని దుస్థితి ఏర్పడిందంటే.. అక్కడి పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. నీటి కొరత వల్ల పాఠశాలలను మూసివేసే పరిస్థితులు నెలకొన్నాయి. కొన్ని పాఠశాలలు ఇప్పటికే ఆన్‌లైన్ తరగతులను నిర్వహిస్తున్నాయి. మరోవైపు నగర జలమండలి కూడా సరిపడా నీటిని సరఫరా చేయకపోవడంతో.. ప్రజలు ప్రైవేటు ట్యాంకర్లను ఆశ్రయించాల్సిన దుస్థితి ఏర్పడింది. డిమాండ్ పెరగడంలో ట్యాంకర్ల ధరలు అమాంతం పెంచేశారు.కొన్ని ప్రాంతాల్లో గత రెండు నెలలుగా ప్రజలు నీళ్ల కోసం నీటి ట్యాంకర్లపైనే ఆధారపడుతున్నారు. మరోవైపు ఎండాకాలం ప్రారంభం కాకముందే పరిస్థితి ఇలా ఉంటే.. మునుముందు రోజుల్లో పరిస్థితి ఇంకెలా ఉంటుందో అని నగరవాసులు ఆందోళన చెందుతున్నారు. తీవ్రమైన నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. దీంతో నగరంలో రోజుకు 2,600 నుంచి 2,800 ఎంఎల్‌డీ (మిలియన్ లీటర్స్ పర్ డే) నీటి అవసరం ఉంటే కేవలం 1,300 ఎంఎల్‌డీ నీరు మాత్రమే ప్రభుత్వం సరఫరా చేస్తోంది. అంటే, అవసరమైన నీటిలో సగం కూడా సరఫరా జరగడం లేదు. దీంతో నీళ్ల ట్యాంకర్లు వచ్చినా సరిపోవడం లేదంటూ వాపోతున్నారు. నీటి కష్టాలు ఎప్పటికి తీరతాయో.. తమకు సాధారణ రోజులు ఎప్పటికి వస్తాయోనని తలలుపట్టుకుంటున్నారు.మళ్లీ వర్షాలు పడితే తప్ప పరిస్థితి మామూలు స్థితికి వచ్చేలా కనిపించడం లేదని స్థానికులు అంటున్నారు. ఈ క్రమంలో పాలకుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వరుసగా అధికారంలోకి వస్తున్న ప్రభుత్వాలు రోడ్లు, అపార్ట్‌మెంట్లపై మాత్రమే దృష్టి పెడుతున్నారు. భూగర్భ జలాలలపై ఎన్నడైనా కృషి చేశారా? ఇలాంటి చర్యలు ఇప్పటి వరకూ ఏ ప్రభుత్వమూ చేయలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారువారందరితో సమావేశమయ్యారు? మరోవైపు నీటి కొరతను నివారించేందుకు ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేసింది. కాగా, రాష్ట్రంలోని 236 తాలూకాల్లో 219 తాలూకాలు తీవ్ర నీటి ఎద్దడితో ఇబ్బంది పడుతున్నాయని ప్రభుత్వం ఇటీవల నివేదికలో పేర్కొంది.

# ఈ 8 వినాయక మందిరాలను దర్శిస్తే ఎంతటి కష్టాలైనా తొలగిపోవాల్సిందే



మహారాష్ట్రలో పుణె, అహ్మద్‌నగర్, రాయ్‌గఢ్ జిల్లాల్లో స్వయంభువులుగా పేర్కొనే ఎనిమిది వినాయక మందిరాలు ఉన్నాయి. మయూరేశ్వర్ మొదలుకొని మహాగణపతి వరకు వరుసగా ఈ ఎనిమిది మందిరాలను దర్శించుకోవడం ఆనవాయితీ. మహాగణపతి ఆలయం తర్వాత మళ్లీ మోరేశ్వర్‌ను దర్శించుకోవడంతో అష్ట వినాయక పరిక్రమ పూర్తవుతుంది. ఇలా చేస్తే అష్ట వినాయకుల అనుగ్రహంతో అష్టకష్టాలూ తొలగిపోయి, సకల శుభాలనూ పొందుతారనేది భక్తుల విశ్వాసం.

### మోరేశ్వరుడు



పుణె నుంచి 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న మోర్‌గావ్‌లో కొలువుదీరిన గణపతి మోరేశ్వర్ లేదా మయూరేశ్వర్. ఈ పట్టణం ఒకప్పుడు నెమళ్ల (మయూరాలు)కు ప్రసిద్ధిచెందిందని, అందుకే మోర్‌గావ్ అనే పేరు వచ్చిందని అంటారు. అంతేకాకుండా, సాధారణంగా నెమలి కుమారస్వామి వాహనం. ఇక్కడ మాత్రం ఆయన అన్న గణపతి నెమలి వాహనుడై కొలువుదీరడం విశేషం. సింధువు అనే రాక్షసుణ్ని సంహరించడానికి గణపతి మయూరేశ్వరుడిగా అవతరించాడని కథ ప్రచారంలో ఉంది.

### సిద్ధివినాయకుడు



ఈ ఆలయం అహ్మద్‌నగర్ జిల్లాలోని సిద్ధటేక్‌లో ఉంది. ఎనిమిది వినాయక మందిరాల్లో ఏడింటిలో వినాయకుడి తొండం ఎడమ వైపు తిరిగి ఉండగా, ఒక్క సిద్ధటేక్‌లో మాత్రం కుడివైపు తిరిగి



ఉంటుంది. పేరులో ఉన్నట్లుగానే ఇక్కడి వినాయకుడు భక్తుల కోరికలను తీర్చే కామధేనువు.

### బల్లాలేశ్వరుడు

ఈ మందిరం రాయ్‌గఢ్ జిల్లా పాలి గ్రామంలో ఉంది. తన భక్తితో వినాయకుడిని మెప్పించిన బల్లాలుడు అనే యువకుడి పేరుమీద ఇక్కడి స్వామికి, 'బల్లాలేశ్వర్' అనే పేరు నిలిచిపోయింది. తమ కోరికలు నెరవేరడానికి అకుంఠిత భక్తితో భక్తులు ఈ ఆలయాన్ని సందర్శిస్తారు.

### వరద వినాయకుడు

పుణెకు దగ్గర్లో ఉన్న మహడ్ గ్రామంలో కొలువుదీరిన మూర్తి వరద వినాయకుడు. పేరులో ఉన్నట్లుగానే ఇక్కడి స్వామి తన దగ్గరికి వచ్చే భక్తులకు విజయాలను ప్రసాదిస్తాడు. ఇక్కడ ఆలయంలో నందాదీపంగా పిలిచే ఒక నూనె దీపం 1892 నుంచి అఖండంగా వెలుగుతూ ఉందని విశ్వసిస్తారు.


### చింతామణి గణపతి

ఈ ఆలయం పుణె నుంచి సుమారు 25 కిలోమీటర్ల దూరంలో



ఉంటుంది. ఓసారి కపిల మహర్షి కోసం గణపతి గుణాసురుడితో పోరాడాల్సి వస్తుంది. భీకరమైన యుద్ధం తర్వాత చింతామణి సాయంతో అందులో వినాయకుడు గెలుస్తాడు. అందుకే చింతామణి గణపతి అనే పేరు స్థిరపడిపోయింది. ఇక్కడి స్వామిని మనస్ఫూర్తిగా ఆరాధిస్తే కోరిన కోరికలు తీరుతాయని నమ్ముతారు.





### గిరిజాత్మజుడు

పుణె సమీపంలోని లేన్యాద్రి గుహల్లో కొలువుదీరిన గణపతే గిరిజాత్మజుడు. గిరిజాదేవి పార్వతి కొడుకు కోసం ఇక్కడ తపస్సు చేసిందని ఐతిహ్యం. అందుకే ఇక్కడి స్వామికి గిరిజాత్మజుడు అనే



పేరు వచ్చింది. మిగిలిన మూర్తులకు భిన్నంగా, గుహ కుడ్యానికి మలచిన రూపాన్ని కలిగి ఉంటాడు ఇక్కడి స్వామి. 18 గుహల సముదాయంలో 7వ గుహలో గిరిజాత్మజుడు కొలువై ఉన్నాడు.

### విఘ్నహరేశ్వరుడు

పుణె నాసిక్ మార్గంలో ఓజార్ పట్టణంలో వెలసిన దేవుడు విఘ్నహరుడు. విఘ్నాసురుడు అందరికీ విఘ్నాలు కలిగించేవాడు. అయితే గణపతి చేతిలో ఓడిపోవడంతో విఘ్నాసురుడు క్షమించమని స్వామి కాళ్లమీద పడతాడు. తన పేరు గణపతితో కలిసి ఉండాలని వరం కోరుకుంటాడు. అలా ఇక్కడి దేవుడికి విఘ్నహరేశ్వరుడు అనే పేరు నిలిచిపోయింది. చేపట్టిన పనుల్లో ఆటంకాలు తొలగిపోవాలనుకునే వాళ్లు



విఘ్నహరుణ్ని పూజిస్తారు.

### మహాగణపతి

పుణెకు 50 కిలోమీటర్ల దూరంలో రంజన్‌గావ్‌లో కొలువుదీరాడు. ఇక్కడి దేవుడిని మహాగణపతి రూపంలో కొలుస్తారు. త్రిపురాసుర సంహారానికి ముందు పరమేశ్వరుడు తనకు విఘ్నాలు కలగకుండా ఉండటానికి ఇక్కడే తన కొడుకైన గణపతిని ప్రార్థించాడని స్థల పురాణం.

# డెంగ్యూ నుంచి త్వరగా బయటపడేసే ఈ ఫుడ్ ఐటమ్స్ మీకు తెలుసా..?

ప్రతి ఏడాది భారీ సంఖ్యలో జనం డెంగ్యూ బారిన పడుతున్నారు. డెంగ్యూ దోమల సంతతి పెరగడానికి నిలువ నీరు కారణమవుతున్నది. ఒకవేళ మీరు డెంగ్యూ బారినపడితే తిరిగి కోలుకునే వరకు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. లేదంటే ప్రాణాలకే ప్రమాదం. మీరు ఎంత త్వరగా డెంగ్యూ నుంచి కోలుకుంటారనేది మీరు తీసుకునే ఆహారంపై కూడా ఆధారపడి ఉంటుంది. కాబట్టి డెంగ్యూ బారీ నుంచి సత్వరమే బయటపడేసే కొన్ని ఆహార పదార్థాల గురించి ఇక్కడ తెలుసుకుందాం..

**1. కొబ్బరి నీళ్లు :** డెంగ్యూ బారిన పడితే శరీరం బాగా డీ హైడ్రేషన్‌కు గురవుతుంది. ఈ సమస్య నుంచి గట్టెక్కడానికి కొబ్బరి నీళ్లు బాగా తోడ్పడుతాయి. కాబట్టి డెంగ్యూ రోగులకు వైద్యులు కొబ్బరి నీళ్లు తాగాలని సూచిస్తుంటారు.

**2. పొప్పడి ఆకుల రసం** పొప్పడి ఆకుల రసం కూడా డెంగ్యూ చికిత్సలో బాగా పనిచేస్తుంది. డెంగ్యూ రోగి పొప్పడి ఆకుల రసం తీసుకోవడం వల్ల ప్లేట్‌లెట్ కౌంట్ మెరుగుపడుతుంది. అదేవిధంగా రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. మంచి ఫలితం రావాలంటే డెంగ్యూ పేషెంట్ పొప్పడి ఆకుల రసాన్ని నీటితో కలిపి రోజుకు రెండుమూడు సార్లు తీసుకోవాలి.

**3. మేక పాలు** మేక పాలలో సెలెనియం పుష్కలంగా ఉంటుంది. రోగనిరోధక వ్యవస్థ సక్రమంగా పనిచేయడంలో సెలెనియం కీలకపాత్ర పోషిస్తుంది. శరీరంలో వైరస్‌లు వృద్ధి చెందకుండా కూడా సెలెనియం తోడ్పడుతుంది. కాబట్టి డెంగ్యూ పేషెంట్‌లు త్వరగా కోలుకోవడానికి మేక పాలు తీసుకోవడం చాలా ముఖ్యం.

**4. కివీ ఫ్రూట్** డెంగ్యూ పేషెంట్ కివీ పండును ఆహారంలో తీసుకోవడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఎందుకంటే ఇది శరీరంలో రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది. అంతేగాక ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి తోడ్పడుతుంది.

**5. వేప ఆకులు :** వేప ఆకులలో ఎన్నో ఔషధ గుణాలున్నాయి. ఇవి వైరస్‌ల వృద్ధిని, వ్యాప్తిని అరికట్టడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి. డెంగ్యూ చికిత్సలో ప్రకృతి సిద్ధమైన ఔషధంగా వేప





ఆకులు పనిచేస్తాయి.

## పోతన భాగవతం అలంకారశిల్పం గ్రంథావిష్కరణ



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) అలంకార శాస్త్రం పై పరిమితంగా పరిశోధనలు జరుగుతున్న ఈ కాలంలో పోతన రాసిన మహా భాగవతంలో అలంకార శిల్పం గురించి పరిశోధన చేయడం ఎంతో విశేషమైన కృషిగా ఆచార్య పిల్లలమర్రి రాములు వ్యాఖ్యానించారు. పటాన్ చెరువు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకుడుగా పనిచేస్తున్న డాక్టర్ గొట్టే శ్రీనివాసరావు తన పరిశోధన గ్రంథం పోతన భాగవతం – అలంకారశిల్పం' ను గురువారం 14.3.2024 తెలుగు శాఖ, హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో ఆచార్య పిల్లలుమర్రి రాములు ఆవిష్కరించి మాట్లాడారు. తెలుగుశాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు అధ్యక్షత వహిస్తూ మహాకావ్యమైన ఆంధ్ర మహాభాగవతం పై పరిశోధన చేయడమే ఒక విశేషం అయితే దానిలోని అలంకారాలపై సమగ్రంగా అధ్యయనం చేయడం అత్యంత ప్రశంసనీయమని ఆయన అన్నారు. ఆచార్య పిల్లలమర్రి రాములు దగ్గర ఇప్పటివరకు సుమారు 30 పీహెచ్డీలు 40 ఎంఫిల్ పరిశోధనలు జరిగినప్పటికీ ఇదే తొలి పీహెచ్డీ కావడం ఒక విశేషమని ఆచార్య దార్ల పేర్కొన్నారు. గ్రంథరచయిత డాక్టర్ గొట్టే శ్రీనివాసరావు మాట్లాడుతూ తాను చదువుకొని పరిశోధన చేసిన తెలుగుశాఖలోనే తన పర్యవేక్షకుడి చేతుల మీదగా తన గ్రంథం ఆవిష్కరణ కావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆచార్య ఎం. గోనానాయక్,ఆచార్య పమ్మి పవన్ కుమార్,ఆచార్య డి.విజయలక్ష్మి,ఆచార్య పి.వారిజారాణి,ఆచార్య త్రివేణి వంగరి, డా.బాణాల భుజంగరెడ్డి,డి.విజయకుమారి, డా.లచ్చయ్య, డా.భగ్గునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హైస్కూల్లో ఘనంగా పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం



మంథని( ప్రశ్న న్యూస్ ) గుంజపడుగు ప్రభుత్వ హైస్కూల్లో మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దాసరి లక్ష్మి అధ్యక్షతన నేడు పదవ తరగతి విద్యారుల వీడ్కోలు సమావేశం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఉన్నతమైన



స్థానంలో ఉండాలంటే విద్య ఒక్కటే ప్రధాన ఆయుధమని,క్రమశిక్షణ తో కూడిన విద్య తో సాధించలేనిది ఏది లేదని,గొప్ప విజయాలు సాధించిన అందరు ప్రభుత్వ పాఠశాలలో చదినవారేనని పేర్కొంటూ,బాగా చదుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని విద్యార్థిని విద్యార్థులను కోరారు. తదనంతరం పాఠశాల నుండి బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు మల్లెపల్లి తులసీదేవి జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు రావి శ్రీనివాస్ కి పాఠశాల సిబ్బంది సన్మానం చేసి వారి సేవలను కొనియాడారు.అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.ఇంకా ఈ కార్యక్రమం లో మండల నోడల్ అధికారి హరిప్రసాద్, పాఠశాలఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు శివలీల ,సురేష్, పోచయ్య, సంగీత, %ఎ%.స్వామి, రవీందర్, భూమయ్య, %ఖ%.స్వామి, అపర్ణ, ప్రభాకర్, మాధురి తదితరులు పాల్గొన్నారు.

## మంథని నుండి దిల్ సుక్ నగర్ వరకు నూతన రాజధాని ఏసీ బస్సును శ్రీధర్ బాబు ప్రారంభించారు



మంథని (ప్రశ్న న్యూస్ ) మంథని నియోజకవర్గంలోని మంథని ప్రయాణ ప్రాంగణంలో ఐటీ. పరిశ్రమల. శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఏసీ బస్సును ప్రారంభించారు.అనంతరం దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూమంథని మహాదేవపూర్ కాలేశ్వరం ప్రయాణ ప్రాంగణాలను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు.మూడు నెలల లోపే ఆర్టీసీ నష్టాల నుండి లాభాల్లోకి తీసుకువచ్చాం. నూతనంగా 1000 బస్సులను వివిధ డిపోలకు అందజేసి ప్రయాణికులకు ఆ



సౌకర్యం లేకుండా చేశాం. కోట్ల మహిళా మణులు డిసెంబర్ నుంచి నేటి వరకు బస్సులలో ప్రయాణం చేస్తున్నారు వారితో.మంథని మాజీ సర్పంచ్ శ్రీనివాస్ మంథని ఎంపీపీ కొండ శంకర్. అయిలి ప్రసాద్ కొత్త శ్రీనివాస్ రామ్ రాజశేఖర్ బండారి ప్రసాద్ మాజీ ఎంపీటీసీ ఊదరి శంకర్ తదితరులు పాల్గొన్నారు

## మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞత లు

### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఐలి ప్రసాద్



మంథని( ప్రశ్న న్యూస్) మున్నూరు కాపు కులస్తులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకురాష్ట్ర ఐటి,పరిశ్రమలు శాసన సభ వ్యవవహారల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి పాలాభిషేకం చేశారుఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ వెనకబడిన కులాలను అభివృద్ధి పరచడానికి కార్పొరేషన్లు ఎంతో ఉపయోగపడతాయని మున్నూరు కాపు కు సంబంధించిన పేదవారి జీవితాల్లో వెలుగులు నిండుతాయని , గత ప్రభుత్వంలో ఎన్నడు కూడా కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయలేదని , అసలు పట్టించుకున్న దాఖలలు లేవని నాయకులు అన్నారు. కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంథనిమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్ ,కుడుధుల వెంకన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ,కొత్త శ్రీనివాస్ సింగిల్ విండో చైర్మెన్, ఐలి శ్రీనివాస్కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు మంథని, పెంటరి రాజు యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మంథని,ఎడ్ల శ్రినన్న, లైసెట్టి రాజు, ఆకుల శ్రీనివాస్, పెరుగు తేజ,రమేష్ మున్నూరు కాపు కుటుంబ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి స్మగ్లర్ ఇంటిపై ఎస్ఓటీ పోలీసుల దాడి





శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) గంజాయి స్మగ్లింగ్ పై ఉక్కు పాదం మోపుతున్న సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు గంజాయిని విక్రయిస్తూ సొమ్ముచేసుకుంటున్న కిలాడి లేడీ ఇంటిపై దాడులు చేశారు. పక్కా సమాచారంతో సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు రాయదుర్గం పోలీసు స్టేషన్ పరిధిలోని నానక్ రామ్ గూడలోగల నీతూబాయ్ అనే మహిళా ఇంటిపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఆమె ఇంట్లో 20 కేజీల గంజాయితో పాటు రూ.20 లక్షల నగదు గుర్తించారు. నీతూబాయ్ మీద ఎన్డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గతంలో రెండు సార్లు గంజాయి స్మగ్లింగ్ చేస్తూ నీతుభాయ్ పట్టిబడినట్లు పోలీసులు తెలిపారు.

## పెద్దపల్లి పార్లమెంటు టిక్కెటు ఎవరికి దక్కేను?







మంథని( ప్రశ్న న్యూస్ )పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం లోని దేశం వైపు కనీసం కన్నెత్తి చూడని విదేశాలలో స్థిరపడి 25 సంవత్సరాల తర్వాత మళ్లీ రాజకీయంలోకి అడుగు పెడుతున్న డాక్టర్. చలిమల సుగుణ కుమారి కి కాంగ్రెస్ ఎంపీ టిక్కెట్ దక్కేనా?ఉద్యోగానికి రాజీనామా చేసి చెన్నూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా 2018లో పోటీ చేసి ఓటమిపాలైన అనంతరం 2019లో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, టిఆర్ఎస్ పార్టీలో చేరి పెద్ద పెల్లి పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేసి అనూహ్యంగా గెలుపొంది.పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం లో కనీసం అభివృద్ధి చేయని మాటల నేత నేతకాని ప్రజలను పట్టించుకోని పాపాన పోలేదు మళ్లీ టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెసు పార్టీలో చేరినారు ఇలాంటి నేతకు పెద్ద పెల్లి పార్లమెంట్ టికెట్ దక్కేనా? గడ్డం వెంకటస్వామి కాకా గా రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేసిన దళితుల నేతగా మంచి పేరు సంపాదించుకున్నారు వారి కుటుంబంలో జన్మించి తాతగారి రాజకీయాలను పునికి పుచ్చుకొని పెద్ద పెల్లి పార్లమెంట్ టికెట్ ఆశిస్తున్న కాకా మనవడు గడ్డం వంశీ కి వారి పెద్ద నాన్న ప్రస్తుతం బెల్లంపల్లి ఎమ్మెల్యేగా ఉన్నారు అదేవిధంగా వారి నాన్నగారు చెన్నూరు ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు ఏడు ఎమ్మెల్యే నియోజకవర్గాలున్న పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో రెండు ఎమ్మెల్యే స్థానాలు వారి కుటుంబం నుంచి ఉన్నాయి అయినా పెద్ద పెల్లి పార్లమెంట్ కాంగ్రెస్ టిక్కెటు గడ్డం వంశీకి దక్కేనా?. పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని ప్రజలు రకరకాలుగా చర్చించుకుంటున్నారు

## మంథని - పెద్దపల్లి ప్రధాన రహదారిపై పురుగుల మందు డబ్బాలతో మండుటెండలో రైతులు ధర్నా.



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని నియోజకవర్గ కేంద్రంలోని గతవారం క్రితం రైతులు ధర్నా చేయగా రెండు రోజులో సాగునీరు అందిస్తామని ఆర్డీవో హామి ఇవ్వడంతో ధర్నా విరమించారు.



వారం రోజులు గడిచిన సాగునీరు అందకపోవడంతో వారం రోజులో రెండో సారి ధర్నా చేస్తున్నా రైతులు 70 రోజులుగా తమ వ్యవసాయ పంట పొలాలకు ఒక్కసారి కూడా సాగునీరు అందించలేదని చేతికి వచ్చిన వరి పంటలు ఎండిపోతున్నాయని ఇప్పటికై పది రోజులు సాగునీరు అందించాలని, మూడం గంటలుగా మండుటెండలో రోడ్డుపై బైఠాయించి రైతులు ధర్నా చేస్తున్నారు. మంథని ఆర్డీవో తాసిల్దారు పో లీసులు రైతుల వద్దకు వచ్చి సాగునీరు అందిస్తామని ఎంత వివరించి చెప్పిన రైతులు మాత్రం సాగునీరు ఇచ్చే అంతవరకు ధర్నా విరమించేది లేదని రైతులు వాపోయారు. రైతులు ఎంత చెప్పినా వినకపోవడంతో తాహసిల్దార్ ,ఆర్డీవో వెనుతిరిగి వెళ్ళిపోయారు రైతులు రోడ్డుపైనే కూర్చొని ధర్నా కొనసాగిస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా కిలోమీటర్ల కొద్దీ ఇసుక లారీలు,ఇతర వాహనాలు భారీగా నిలిచిపోయాయి, రోడ్డు పైన వాహనాల్లో, బస్సుల్లో ఇరుక్కుపోయిన ప్రయాణికులు ఎండవేడికి తట్టుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## డిప్యూటీ సీఎం భట్టి వివాదంతో కదిలిన యాదగిరి గుట్ట అధికారులు

### పది కొత్త పీటల కొనుగోలు



యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదగిరి గుట్ట ఆలయానికి విచ్చేసి పట్టువస్త్రాలు సమర్పించారు. అయితే ఈ సందర్భంగా వేదా ఆశీర్వచనం సమయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను చిన్న పీటపై కూర్చోబెట్టారనే ఘటన తీవ్ర విమర్శలకు దారితీసింది. ఈలాంటి ఘటనలు పునరావృతం కాకుండా యాదాద్రి దేవస్థానం అధికారులు చర్యలు చేపట్టారు. మరో తిరుమల క్షేత్రంగా విరాజిల్లుతున్న యాదగిరి గుట్ట శ్రీలక్ష్మీనారసింహాస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తోంది దేవస్థానం. క్షేత్రాభివృద్ధిలో భాగంగా ఆలయ ఉద్ఘాటన జరిగిన తర్వాత రెండోసారి జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. ఇందులో భాగంగా ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదగిరి గుట్ట ఆలయానికి విచ్చేసి పట్టువస్త్రాలు సమర్పించారు. అయితే ఈ సందర్భంగా వేదా ఆశీర్వచనం సమయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను చిన్న పీటపై కూర్చోబెట్టారనే ఘటన విమర్శలకు దారితీసింది. ఈలాంటి ఘటనలు పునరావృతం కాకుండా యాదాద్రి దేవస్థానం అధికారులు చర్యలు చేపట్టారు. మార్చి 11వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి దంపతులు, మంత్రులు యాదగిరి గుట్ట ఆలయాన్ని సందర్శించారు. పూజల అనంతరం ఆలయ అర్చకులు వేదాఆశీర్వచనం ఇచ్చే సమయంలో సీఎం రేవంత్ రెడ్డి దంపతులు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి కోమటిరెడ్డిలు ఎత్తుగా ఉన్న పీటలపై కూర్చోవడం, పక్కనే ఎత్తు తక్కువగా ఉన్న పీటలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కొండా సురేఖ కూర్చున్నారు. యాదాద్రీశుడి సాక్షిగా దళితుడైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను సీఎం రేవంత్ అవమానించారని ప్రతిపక్షాలు విమర్శలు, ట్రోల్స్ చేశాయి. దీంతో ఈ వివాదానికి సంబంధించి తాము ఎవరిని అవమానించలేదని, ఎవరికీ ఎలాంటి లోటుపాట్లు జరగలేదని ఆలయ అధికారులు సైతం వివరణ ఇచ్చారు. అయిన రాజకీయ విమర్శలు కొనసాగాయి. ఈ విమర్శలకు ఫుల్ స్టాప్ పెట్టే ఉద్దేశంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్వయంగా స్పందించారు. తాను ఎవరికీ తలవంచే వాడిని కాదని, తాను కావాలనే చిన్న స్టూల్ మీద కూర్చున్నానని తేల్చి చెప్పారు. దైవ సన్నిధిలో రాజకీయాలకు తావులేదన్నారు.పవిత్ర పుణ్యక్షేత్రంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా యాదగిరిగుట్ట దేవస్థానం అధికారులు చర్యలు చేపట్టారు. యాదాద్రి లక్ష్మీనారసింహా స్వామి దర్శనం కోసం వచ్చే వీఐపీలను పీటలపై కూర్చోబెట్టి వేద ఆశీర్వచనం ఇవ్వడం ఆనవాయితీ. ప్రస్తుతం ఆలయంలో ఉన్న పీటలన్నింటినీ ఒకే సైజులో సమాంతరంగా లేకపోవడంతో సమస్యలకు దారితీస్తోంది. దీంతో వీఐపీలను ఆశీర్వదించే సమయంలో కూర్చోబెట్టేందుకు 10 కొత్త పీటలను అధికారులు కొనుగోలు చేశారు. ఈ పీటలన్నీ సమాంతరంగా ఒకే ఎత్తులో ఉండేలా చూసి మరీ కొనుగోలు చేశారు. కొత్తవి 10, పాతవి నాలుగు పీటలతో కలిపి ఒకేసారి 14 మంది వీఐపీలకు వేదా ఆశీర్వచనం చేసేలా దేవస్థాన అధికారులు చర్యలు చేపట్టారు.

## తండ్రి బాటలో తనయుడు..!!

- తండ్రి పేరుతో మరెన్నో సేవా కార్యక్రమాలు
- విద్యార్థులకు ప్యాడ్లు అందజేసిన
- నర్సాపూర్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు చర్ల మణిదీప్



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని గురువారం నాడు క్రీస్తు శే" చర్ల మాణయ్య జ్ఞాపకార్థంతో రెడ్డిపల్లి గ్రామంలో మరియు , పెద్ద చింతకుంట జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు ప్యాడ్లు పెన్నును అందజేసిన చర్ల మణిదీప్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండ్రి మాణయ్య బ్రతికి ఉన్నప్పుడు ప్రతి పేద విద్యార్థులను తన సొంత బిడ్డల్లా చూసుకుంటూ స్కూల్లో ఏ సమస్య వచ్చిన గాని ఆ సమస్యలో ముందుండే వ్యక్తి చర్ల మాణయ్య , ఇప్పుడు తండ్రి తగ్గట్టుగా తనయుడుగా పేరు ప్రతిష్టలు సంపాదించుకుంటు తన తండ్రి పేరుతో చారిటబుల్ ట్రస్ట్ నడిపిస్తూ అనాథ పిల్లలకు, వృద్ధులకు,ఎంతోమందికి పేదవారికి సాయం చేస్తున్న మాణయ్య చారిటబుల్ ట్రస్ట్ నడిపిస్తున్న చర్ల మణిదీప్ , రాజకీయ నాయకుల నుండి కానీ తత్వవేత్తల నుండి ప్రశంసలు కురిపిస్తున్నారు ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, నర్సాపూర్ మండలం బిసి సెల్ మండల అధ్యక్షుడు అశోక్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు .

# యాదాద్రి ఆలయ ఈవోపై బదిలీ వేటు

మల్లు భట్టి విక్రమార్క, మంత్రి కొండా సురేఖలకు కాస్త తక్కువ ఎత్తు ఉన్న పీటలు వేశారు. సీఎం రేవంత్ దంపతులు, పొంగులేటి దంపతులు, ఉత్తమ్ దంపతులు కాస్త ఎక్కువ ఎత్తు ఉన్న పీటలపై కూర్చోగా డిప్యూటీ సీఎం అయిన భట్టి విక్రమార్క మాత్రం కాస్త చిన్న పీటపై కూర్చున్నారు. ఈ విషయంపై వివాదం రాజుకుంది. భట్టి విక్రమార్కకు, పక్కనే మరో మంత్రి కొండా సురేఖకు అవమానం జరిగిందంటూ ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ అంశంపై మల్లు భట్టి విక్రమార్క స్పందించారు. తానే కావాలని చిన్న పీటపై కూర్చున్నానని తెలిపారు. దీంతో ఈ వివాదంలో నష్ట నివారణ చర్యల్లో భాగంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే ఆలయ ఈవో రామకృష్ణరావుపై ట్రాన్స్ ఫర్ వేటు వేసింది. ఆయన స్థానంలో భాస్కర్‌రావుని ఆలయ ఈవోగా ప్రభుత్వం నియమిస్తూ జీవో జారీ చేసింది.

# రేవంత్ త్రిశూల వ్యూహం

ఎన్నికల్లో తెలంగాణ రాజకీయాల్లో ఓ కుదుపు ఏదైనా ఉందంటే అది సిట్టింగ్ ఎంపీగా ఉన్న కవిత 2018 ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అర్వింద్ కుమార్ చేతిలో ఓడిపోవడమే. ఆ తర్వాతి రాజకీయ పరిణామాల్లో అర్వింద్ – కవితల మధ్య పచ్చగడ్డి వేసే పరిస్థితులు ఏర్పడ్డాయి. సవాళు – ప్రతి సవాళ్లు ఇరువురి మధ్య సాగాయి. అర్వింద్ దూకుడు వ్యాఖ్యలు, కవిత ఛాలెంజ్‌లతో నిజామాబాద్ జిల్లా వేడెక్కింది. అర్వింద్ ఎక్కడ పోటీ చేసినా తాను నిలబడి ఓడిస్తానని కవిత మీడియా సమావేశంలో సవాల్ విసిరారు. అయితే ఇప్పుడు ఏకంగా ఆమె ఎంపీ ఎన్నికల నుంచి తప్పుకున్నారు. ఈ పరిస్థితులను చూసే రేవంత్ రెడ్డి ముందుగానే కవితను ఎందుకు నిలబెట్టడం లేదన్న ప్రశ్నలు సంధించారు. ఆ ప్రశ్నల వెనుక ఆంతర్యం ఏంటో ఇప్పుడు చూద్దాం.

### కవితను ఎంపీగా బీఆర్ఎస్ ప్రకటించి ఉంటే కుటుంబ పాలన అస్త్రం..

బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ మరోసారి నిజామాబాద్ అభ్యర్థిగా కవితను ప్రకటించి ఉంటే ప్రతిపక్షాలకు చేతులారా మరోమారు కుటుంబ పాలన అనే అస్త్రాన్ని అందించిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికే ఎమ్మెల్సీ పదవిలో ఉన్న ఆమెను తిరిగి ఎంపీ అభ్యర్థిగా ప్రకటిస్తే కాంగ్రెస్, బీజేపీ సహా పార్టీలోను విమర్శలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి కేసీఆర్‌కు ఏర్పడి ఉండేది. శాసన సభ ఎన్నికల్లో కుటుంబ సభ్యులకే పదవులు అన్న ప్రచారం కారు పార్టీని దెబ్బ తీసింది. ఈ విషయమై బహిరంగంగా గులాబీ నేతలు మాట్లాడనప్పటికీ అంతర్గత సంభాషణల్లో మాత్రం ఈ విషయాన్ని నిర్ధారిస్తున్నారు. తిరిగి పార్లమెంట్ ఎన్నికల్లో అదే ప్రచారం దెబ్బతీసే అవకాశం ఉంది ఆ భయంతోనే కవితను బీఆర్ఎస్ చీఫ్ ఎంపీగా ప్రకటించకుండా ఆ పార్టీలో సీనియర్ నేత అయిన బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డిని ప్రకటించారు.

### కవిత స్థానంలో బాజిరెడ్డి బలిపశువు అనే రెండో అస్త్రం

అష్టదిగ్బంధనం అనే మాట క్షుద్ర పూజల్లో ఎక్కువ వింటాం. అలాగే రాజకీయ పార్టీలు కూడా ఎన్నికల వేళ గెలుపే లక్ష్యంగా ప్రత్యర్థి పార్టీని గాని, నేతలను గాని అష్టదిగ్బంధనం చేసే వ్యూహాలు సిద్ధం చేస్తారు. అందులో భాగమే టికెట్ ఇచ్చినా విమర్శలు ఇవ్వకపోయినా విమర్శలు తప్పని పరిస్థితి ఇప్పుడు బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఎదుర్కోక తప్పదు. బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి ఎంపిక పైన కాంగ్రెస్ నుంచి విమర్శలు ఎదుర్కోవాల్సిందే. అదెలా అంటే 2019 ఎన్నికల్లో నిజామాబాద్ నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన కవితనే 17 పార్లమెంట్ నియోజకవర్గాల్లో గులాబీ పార్టీ నుంచి పోటీ చేసిన ఏకైక మహిళ. అందులో కేసీఆర్ కుమార్తెగా ఓ ఇమేజ్. అంతే కాకుండా ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఆరు స్థానాల్లో టీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలే ఉన్నారు. అయినా ధర్మపురి అరవింద్ చేతిలో ఆమె ఓడిపోయారు. అలా గెలిచే స్థానంగా భావించి ఆనాడు సొంత కూతురుకు నిజామాబాద్ ఎంపీగా టికెట్ ఇచ్చారని, ఇవాళ పరిస్థితి మారింది. బీఆర్ఎస్ గెలిచే పరిస్థితి లేదు. పార్లమెంట్ పరిధిలోని ఏడు శాసన సభ నియోజకవర్గాల్లో కేవలం ముగ్గురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాత్రమే గెలిచారు. ఓడిపోయే సీటు కాబట్టి బాజిరెడ్డిని కట్టబెట్టారన్న విమర్శలు చేసే అవకాశం ఉంది. మరోమారు తన కూతురి రాజకీయ భవిష్యత్తు కోసం ఓ సీనియర్ నేతను బలిపశువు చేస్తున్నారన్న విమర్శలు తప్పవు.

### బీజేపీ- బీఆర్ఎస్ బంధమనే మూడో అస్త్రం.

అంతే కాకుండా ధర్మపురి అర్వింద్‌కు గట్టి అభ్యర్థి కవితను నిలబెట్టి బీజేపీని ఓడించే ప్రయత్నం చేయకుండా, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బలహీనమైన అభ్యర్థిని నిలబెట్టారని ఇది బీజేపీ %– –% బీఆర్ఎస్ బంధంలో భాగమన్న విమర్శలు కాంగ్రెస్ నేతల నుంచి రాక మానవు. అసెంబ్లీ ఎన్నికల్లో ఈ బంధం బయట పడిందని అందులో భాగమే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుల మార్పు ఎన్నికల వేళ కాంగ్రెస్ నేతలపై ఐటీ, ఈడీ దాడులు చేసి బీజేపీ బీఆర్ఎస్ కు సహకరించిందని, ఇప్పుడు పార్లమెంట్ స్థానాలు బీజేపీకి కట్టబెట్టేందుకు ఆ పార్టీకి బీ టీంగా బీఆర్ఎస్ వ్యవహరిస్తుందని కాంగ్రెస్ ఎదురు దాడి చేసే అవకాశాలు ఉన్నాయి.పరిస్థితులు మారితే తాడు పామై కరుస్తుందంటారు. ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీది అదే పరిస్థితి. ఏ నిర్ణయం తీసుకున్నా ఏదో విమర్శ ఎదుర్కోక తప్పని స్థితి గులాబీ పార్టీది. రాష్ట్రంలో అధికారం కోల్పవడంతోనే పార్టీ నుంచి నేతలు ఇతర పార్టీల పంచన ఒక్కొక్కరుగా చేరుతున్నారు. ఈ పరిణామాల నడుమ తెలంగాణలోని 17 ఎంపీ స్థానాల్లో బీఆర్ఎస్ ఎన్ని స్థానాల్లో గెలుస్తుందన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. సిట్టింగ్ ఎంపీ స్థానాల్లో తిరిగి గెలుపు మాత్రం ఆషామాషీ కాదు. సమకాలీన రాజకీయాల్లో రాజకీయ వ్యూహ చతురత కలిగిన వ్యక్తిగా పేరొందిన కేసీఆర్ ఇప్పుడు ఈ ఎన్నికల్లో రెండు జాతీయ పార్టీల వ్యూహాలను తట్టుకుని కారును ఎలా గట్టెక్కిస్తారన్నది వేచి చూడాలి.

# జమిలీ ఎన్నికలకు జై కొట్టిన కోవింద్ కమిటీ

ముందస్తు ప్రణాళిక ఉండాలని, అందుకు అవసరమైన సామాగ్రి, సిబ్బంది, భద్రతా బలగాలను సిద్ధం చేసుకోవాల్సి ఉంటుందని తెలిపింది. జమిలీ ఎన్నికల ఉమ్మడి ఓటర్ల జాబితా, ఆయా రాష్ట్రాల అధికారులతో కలిసి లోక్‌సభ, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికలకు ఓటరు ఐడీ కార్డులను రూపొందించాల్సి ఉంటుంది. 'ఒకే దేశం ఒకే ఎన్నికల' నిర్వహణ ద్వారా పారదర్శకత పెరుగుతుందని కోవింద్ కమిటీ అభిప్రాయపడింది.జమిలీ ఎన్నికల ద్వారా భారతీయుల ఆకాంక్షలు సాకారమవుతాయని, అలాగే, పరిపాలనా వ్యవస్థ వృద్ధి చెందుతుందని నివేదిక పేర్కొంది. దేశంలో ప్రస్తుత ప్రభుత్వ పదవీకాలం ముగిసినప్పుడు లేదా కొన్ని కారణాల వల్ల రద్దైనప్పుడు పార్లమెంటు సభ్యులను ఎన్నుకునే సాధారణ ఎన్నికలు, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు వేర్వేరుగా జరుగుతాయి. అయితే, ఒకే దేశం ఒకే ఎన్నిక గురించి ప్రదాని నరేంద్ర మోదీ పలు సందర్భాల్లో ప్రస్తావించారు. బీజేపీ ఎన్నికల మేనిఫెస్టో 2024లో జమిలీ ఎన్నికలను చేర్చనున్నట్టు తెలిపారు.ఇక, రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రాజ్యసభలో మాజీ ప్రతిపక్ష నేత గులాం నబీ ఆజాద్, ఆర్థిక కమిషన్ మాజీ ఛైర్మన్ ఎన్కే సింగ్, లోక్‌సభ మాజీ సెక్రెటరీ జనరల్ సుభాశ్ కశ్యప్, సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వేలు సభ్యులుగా ఉన్నారు. కాగా, దేశంలో 1967 వరకూ లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. కొన్ని రాష్ట్రాల్లో గడువుకంటే ముందుగానే అసెంబ్లీలు రద్దయ్యాయి. అలాగే, లోక్‌సభ కూడా మొదటిసారి గడువుకు ముందే 1970లో రద్దుకాగా 1971లో మధ్యంతర ఎన్నికలు నిర్వహించారు.

# మోసగాళ్లు మళ్లీ వస్తున్నారు

ఈ యుద్ధంలో నాకు మోసం చేయడం చేతకాదు. మోసాలు చెప్పే వారికి ఓటు అనే దివ్యాస్త్రంతో బుద్ధి చెప్పండి.' అని జగన్ ప్రజలను ఉద్దేశించి పేర్కొన్నారు.

### ఒక్క మంచైనా చేశారా.?

చంద్రబాబు పేరు చెబితే అక్కా చెల్లెమ్మలకు చేసిన వంచన గుర్తొస్తుందని.. పొదుపు సంఘాల మహిళలకు ఆయన చేసిన దగా గుర్తొస్తుందని సీఎం జగన్ మండిపడ్డారు. '14 ఏళ్లు సీఎంగా చేసిన చంద్రబాబు ఒక్క మంచైనా చేశారా.? పేదవారి ఖాతాల్లో ఒక్క రూపాయి అయినా వేశారా.? ఆయన పేరు చెబితే పేదలకు మంచి చేసిన ఒక్క పథకం అయినా గుర్తుకు వస్తుందా.?' అని నిలదీశారు. దత్తపుత్రుడి పేరు చెబితే వివాహ వ్యవస్థను భ్రష్టు పట్టించిన మోసగాడు గుర్తొస్తాడని ఎద్దేవా చేశారు. 'దత్తపుత్రుడు ఐదేళ్లకు ఓసారి కార్లను మార్చేసినట్లు భార్యలను మార్చే ఓ మ్యారేజ్ స్టార్ గుర్తొస్తాడు. ఒకరికి విశ్వసనీయత, మరొకరికి విలువలు లేవు. వీరంతా కూటమిగా ఏర్పడి మీ బిడ్డపై యుద్ధానికి వస్తున్నారు. పేదల భవిష్యత్తుపై యుద్ధానికి వస్తున్నారు.' అంటూ తీవ్ర విమర్శలు చేశారు.

### పేదలకు మంచి జరగాలంటే.?

'రాష్ట్రంలో పేదల భవిష్యత్ మారాలన్నా అవ్వాతాతల పెన్షన్ ఇంటికి చేరాలన్నా పిల్లల చదువులు గొప్పగా సాగాలన్నా రైతన్నల ముఖంలో ఆనందం కలకాలం ఉండాలన్నా బటన్ నొక్కడం ద్వారా నేరుగా డబ్బులు ఖాతాల్లో పడాలన్నా' కేవలం మీ బిడ్డ పాలనలోనే జరుగుతాయని మర్చిపోవద్దని సీఎం జగన్ ప్రజలకు సూచించారు.

ఓటు బటన్ నొక్కేటప్పుడు పొరపాటు జరిగితే అన్నింటికీ తెర పడుతుందని గుర్తు చేశారు. జగనన్న సీఎంగా ఉంటేనే మంచి జరుగుతుందని గుర్తు పెట్టుకోవాలని స్పష్టం చేశారు. 'బనగానపల్లెలో టీడీపీ అభ్యర్థి ధనికుడు. రామిరెడ్డికి అంత స్తోమత లేదు. ఓటు బటన్ నొక్కేటప్పుడు వైసీపీ అభ్యర్థి రామిరెడ్డికే ఓటెయ్యండి.' అంటూ సీఎం జగన్ పిలుపునిచ్చారు.

# 38 మంది గులాబీ నేతలపై కేసులు

తొలగించి మరీ.. హద్దు రాళ్లు పెట్టినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో కన్నారావుతో పాటు అతని అనుచరులు బీఆర్ఎస్ నాయకులు 38 మందిపై 307,447,427.,436,148,149 ఐపీసీ సెక్షన్స్ కింద కేసులు నమోదు చేశారు. 38 మందిలో ముగ్గురిని పోలీసులు రిమాండ్‌లోకి తీసుకోగా మరో 35 మంది పరారీలో ఉన్నట్టు తెలిపారు. కాగా కేసు దర్యాప్తు చేస్తున్న క్రమంలో కన్నారావు బెంగుళూరులో ఉన్నట్టు పోలీసులు గుర్తించారు.

# పిఠాపురం నుంచి పవన్ కళ్యాణ్ పోటీ

నిర్ణయం వెనుక బలమైన కారణం ఉందని తెలుస్తోంది. పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో కాపు సామాజికవర్గం ఓట్లు సుమారు 91 వేలు ఉన్నాయి. మెజారిటీ ఓట్లు కాపు సామాజిక వర్గానివే కావటంతో ఇక్కడి నుంచి పోటీ చేస్తే గెలుపు సులభమనే దీనిని ఎంచుకున్నట్లు తెలిసింది. మరోవైపు గత ఎన్నికల సమయంలో కాకినాడలో వైసీపీ అభ్యర్థి పెండెం దొరబాబు గెలుపొందారు.టీడీపీ అభ్యర్థి వర్మ రెండో స్థానంలో నిలవగా జనసేన మూడోస్థానానికి పరిమితమైంది.అయితే పిఠాపురంలో పోటీపై జనసేనాని ముందుగానే సంకేతాలు ఇచ్చారు. వారాహి విజయయాత్రను ఇక్కడి నుంచే ప్రారభించారు పవన్. కాకినాడ జిల్లా నుంచే వారాహి యాత్ర మొదలైంది. అలాగే కొన్నిరోజుల కిందటే గొల్లప్రోలు వద్ద జనసేన హెలిప్యాడ్‌ను అద్దెకు తీసుకుంది. రెండు నెలలపాటు అద్దెకు తీసుకున్నట్లు సమాచారం. అయితే పిఠాపురం నుంచి పోటీ చేయాలనే ఉద్దేశంతోనే పవన్ కళ్యాణ్ ఇక్కడ హెలిప్యాడ్ అద్దెకు తీసుకున్నట్లు భావిస్తున్నారు. మరోవైపు కాకినాడ పార్లమెంట్ పరిధిలో కాపు సామాజిక వర్గ ఓటర్ల ప్రభావం ఎక్కువ. ఈనేపథ్యంలో కాకినాడ రూరల్, పిఠాపురం నుంచి జనసేన పోటీ చేస్తోంది. అలాగే కాకినాడ ఎంపీ టికెట్ సైతం జనసేన తీసుకునే ఆలోచనలో ఉంది. మొత్తానికి జనసేన అధినేత పోటీ విషయమై క్లారిటీ రావటంతో జనసైనికులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఎన్నికల ప్రకటన వెలువడగానే పవన్ నేరుగా పిఠాపురం వచ్చి నామినేషన్ దాఖలు చేయనున్నట్లు తెలిసింది.

# టీడీపీ అభ్యర్థుల రెండో జాబితా విడుదల

(చంద్రగిరి), బొజ్జల సుధీర్ రెడ్డి (శ్రీకాళహస్తి ), కోనేటి ఆదిమూలం (సత్యవేడు), డాక్టర్ కలికిరి మురళీమోహన్ (పూతలపట్టు ) ఉన్నారు.తిరుపతి జిల్లా వెంకటగిరిలో టీడీపీ సీనియర్ నేత కురుగొండ్ల రామకృష్ణకు బదులు ఆయన కుమార్తె లక్ష్మీ ప్రియకు అవకాశం ఇచ్చారు. అలాగే కడప జిల్లా కమలాపురంలో పుత్తా నరసింహారెడ్డికి బదులు ఆయన కుమారుడు చైతన్యరెడ్డికి సీటు కేటాయించారు. పుట్టపర్తిలో కూడా పల్లె రఘునాథరెడ్డికి కాకుండా ఆయన కోడలు సింధూరాకు ఛాన్స్ దక్కింది. కదిరిలో కూడా కందికుంట ప్రసాద్‌కు కాకుండా ఆయన భార్య యశోదకు టికెట్ ఇచ్చారు. గుంటూరు జిల్లా పెద్దకూరపాడులో కూడా చంద్రబాబు మార్పు చేశారు.. సీనియర్ నేత కొమ్మాలపాటి శ్రీధర్‌కు బదులు భాష్యం ప్రవీణ్‌కు అవకాశం కల్పించారు.34 మంది అభ్యర్థులతో ప్రకటించిన ఈ జాబితాలో ఒకరు పీహెచ్‌డీ చేసిన అభ్యర్థి, 11 మంది పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 9 మంది గ్రాడ్యుయేషన్ చేసినవారు ఉన్నారు. 8 మంది ఇంటర్మీడియెట్, ఐదుగురు 10వ తరగతి విద్యార్హతగా కలిగినవారు ఉన్నారు. మొత్తం అభ్యర్థుల్లో 27 మంది పరుషులు, ఏడుగురు స్త్రీలు ఉన్నారు. ఇక అభ్యర్థుల వయసు విషయానికి వస్తే 25–35 ఏళ్ల మధ్య వయసువారు ఇద్దరు, 36–45 ఏళ్లలోపువారు 8 మంది, 46–60 ఏళ్ల వయసున్నవారు 19 మంది, 61–75 ఏళ్లవారు ముగ్గురు, 75 ఏళ్లకుపైబడినవారు ఇద్దరు ఉన్నారు. వచ్చే 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థుల మొదటి జాబితాను ఇప్పటికే ప్రజల ముందు ఉంచామని చంద్రబాబు ట్విట్టర్ వేదికగా తెలిపారు. ఇప్పుడు మరో 34 మంది అభ్యర్థులతో కూడిన రెండో జాబితాను ప్రజలు ముందుకు తెచ్చామన్నారు. అభ్యర్థుల ఎంపికలో ఎప్పటిలాగే, ఈ జాబితాలో కూడా ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు. టీడీపీ అభ్యర్థులందరినీ ఆశీర్వదించి గెలిపించాలని రాష్ట్ర ప్రజలను కోరుతున్నానన్నారు చంద్రబాబు.

# మల్లన్న బాంబు పేల్చేలా ఉన్నాడు

మంత్రి మల్లారెడ్డి గులాబీబాస్‌కు బిగ్ షాక్ ఇచ్చేందుకు సిద్ధమైనట్టుగా తెలుస్తోంది. అందుకు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫొటోనే కారణం. కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి భేటీ అయినట్టు తెలుస్తోంది. ఆయనతో పాటు అల్లుడు, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కుమారుడు భద్రారెడ్డి కూడా ఈ భేటీలో ఉండటం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. కర్ణాటకలోని ఓ హెటల్‌లో కొడుకు, అల్లుడితో కలిసి డీకేను మల్లారెడ్డి కలిసినట్టుగా ఉన్న ఓ ఫొటో సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతోంది. దీంతో గులాబీ బాస్‌కు తొందర్లోనే షాక్ ఇచ్చేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఇంతకూ డీకేను మల్లారెడ్డి ఎందుకు కలిశారు పార్టీ మార్పు కోసమేనా లేదా ఇంకేదైనా పని మీదా అన్న క్లారిటీ రావాల్సి ఉంది.ఇదిలా ఉంటే మల్కాజ్‌గిరి ఎంపీ స్థానం నుంచి తన కుమారుడు భద్రారెడ్డిని నిలబెట్టాలని మల్లారెడ్డి గట్టిగానే ప్రయత్నాలు చేశారు. మల్కాజ్‌గిరి ఎమ్మెల్యేగా తన అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి ఉండగా, మేడ్చల్ నుంచి తాను ఎమ్మెల్యేగా ఉండగా ఎంపీ స్థానం కూడా తన కుటుంబానికి వస్తుందని ఆశించారు. కానీ ఏం జరిగిందో ఏమో కానీ ఇటీవలే కొడుకుతో కలిసి కేటీఆర్‌ను కలిసిన మల్లారెడ్డి ఎంపీ టికెట్ వద్దని చెప్పేశారు. అలా చెప్పిన రెండు మూడు రోజుల గ్యాప్‌లోనే ఇలా డీకేను కలవటం వెనుక మతలబు ఏంటీ అని బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణులు ఆరా తీస్తున్నారు. ఒక వేళ నిజంగానే మల్లారెడ్డి, తన అల్లున్ని, కొడుకును తీసుకుని కాంగ్రెస్‌లోకి వెళ్తే మాత్రం బీఆర్ఎస్‌కు పెద్ద దెబ్బే అని చెప్పొచ్చు. రాష్ట్రంలో డిమాండ్ ఉన్న మల్కాజ్‌గిరి స్థానం నుంచి బీఆర్ఎస్ ఇప్పటికే ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును ఎంపీ అభ్యర్థిగా ప్రకటించగా బీజేపీ నుంచి ఈటల రాజేందర్ బరిలో దిగుతున్నారు. ఇక ఇప్పుడు కాంగ్రెస్ నుంచి ఎవరు దిగుతారన్న ఉత్కంఠ మధ్య మల్లారెడ్డి ఫొటో వైరల్ అవుతుండగా ఆయన గనక తన కుమారున్ని కాంగ్రెస్ నుంచి బరిలో దింపితే హస్తం గెలుపు ఖాయమన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరి చూడాలి కేసీఆర్‌కు మల్లన్న ఏం షాక్ ఇవ్వనున్నారో.?నిన్నమొన్నటి వరకు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు బీఆర్ఎస్‌కు గుడ్ బై చెప్పేందుకు సిద్ధమయ్యారన్న వార్తలు హల్ చల్ చేశాయి. దానికి తోడు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన సభలోనూ ఆయన పాల్గొనటంతో ఇక చేరిక తరువాయే అనుకున్నారంతా. కానీ ఆ వార్తలో ఎలాంటి అప్డేట్ కనిపించలేదు. మరి మల్లన్న విషయంలోనూ ఇలాంటి వార్తలే వస్తుండటంతో ఏం జరగనుందన్నది ఆసక్తికరంగా మారింది.దీనిపై స్పంచించిన మల్లా రెడ్డి బెంగళూరులో జరిగిన ఓ ప్రైవేటు కార్యక్రమంలో కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ను కలిశానని ఇందులో ఎంలాంటి రాజకీయం లేదని స్పషతనిచ్చారు మాజీ మంత్రి మల్లారెడ్డి. ఇక డీకే శివకుమార్ తనకు బిజినెస్ మిత్రుడు కూడా అని చెప్పుకొచ్చారు. తాను బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతానని తెలిపారు. తనకు ఇప్పుడు 71 సంవత్సరాల వయసని ఈ సమయంలో పార్టీ మారే అవకాశం లేదన్నారు. ఇవే తనకు చివరి ఎన్నికలని వచ్చే ఎలక్షన్‌లో మళ్లీ పోటీ చేయనని కీలక ప్రకటన చేశారు మల్లారెడ్డి.

# సీఏఏ చట్టం ముస్లింలకు వ్యతిరేకం కాదు

ప్రతిపక్షాలు కావాలనే అసత్యాలు ప్రచారం చేస్తున్నాయని తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ఇప్పటివరకు పౌరసత్వ సవరణ చట్టం గురించి వివిధ వేదికలపై కనీసం 41 సార్లు తాను ఈ విషయాన్ని స్పష్టం చేసినట్లు అమిత్ షా వెల్లడించారు. భారతదేశంలోని మైనారిటీలు ఎలాంటి భయానికి గురికావాల్సిన అవసరం లేదని ఇప్పటికే ఎన్నోసార్లు స్పష్టం చేసినట్లు చెప్పారు. ఎందుకంటే పౌరసత్వ సవరణ చట్టంలో ఏ పౌరుడి హక్కులను లాక్కునే నిబంధన లేదని అమిత్ షా వెల్లడించారు. ఈ సందర్భంగానే సీఏఏకు వ్యతిరేకంగా దేశంలో ప్రతిపక్షాలు, ఇతర వర్గాలు ఎన్ని ఆందోళనలు చేసినా చట్టాన్ని వెనక్కి తీసుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. మరోవైపు సీఏఏ రాజ్యాంగ విరుద్ధం అంటూ చేస్తున్న విమర్శలను కూడా అమిత్ షా తిప్పికొట్టారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ను పౌరసత్వ సవరణ చట్టం ఉల్లంఘిస్తుందని కొందరు చెబుతున్నారన్న అమిత్ షా అదంతా అబద్ధమేనని కొట్టిపారేశారు. దేశ విభజన కారణంగా ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లలో ఉండి మతపరమైన హింసను ఎదుర్కొంటూ భారతదేశానికి రావాలని భావిస్తున్న అక్కడి మైనారిటీలకు భారత పౌరసత్వం అందించడమే ఈ చట్టం లక్ష్యమని అమిత్ షా తెలిపారు.దేశంలోని పౌరులకు సీఏఏతో ప్రమాదమని ప్రతిపక్షాలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నాయన్న అమిత్ షా పౌరసత్వ సవరణ చట్టంలో భారతీయుడి పౌరసత్వాన్ని తొలగించే నిబంధన ఉన్న ఒక క్లాజును చూపించాలని ప్రతిపక్ష నేతలకు సవాలు చేశారు. ఓటు బ్యాంకును కాపాడుకునేందుకు హిందువులు, ముస్లింల మధ్య విభేదాలు సృష్టించేందుకే ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని అమిత్ షా విమర్శించారు. 2019 లో పార్లమెంటు ఆమోదం పొందిన పౌరసత్వ సవరణ చట్టాన్ని నోటిఫై చేస్తూ కేంద్ర ప్రభుత్వం సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో దేశంలో పౌరసత్వ సవరణ చట్టం అమలుకు మార్గం సుగమం అయింది. 2014 డిసెంబర్ 31 కంటే ముందు పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ దేశాల నుంచి భారత్‌కు శరణార్థులుగా వచ్చిన హిందువులు, సిక్కులు, జైనులు, క్రిస్టియన్లు, బౌద్ధులు, పార్సీలకు భారత పౌరసత్వం మంజూరు చేయడానికి ఈ చట్టాన్ని రూపొందించారు.

# తిరుపతి జిల్లాలో భూప్రకంపనలు

చెప్తున్నారు.మరోవైపు నాయుడు పేటలోని పిచ్చిరెడ్డి తోపు, మంగపతినగర్ ప్రాంతాల్లో కూడా గురువారం రాత్రి 5 సెకండ్ల పాటు భూమి స్వల్పంగా కంపించింది. అయితే ఈ ఘటనల్లో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని అధికారులు చెప్పారు. ప్రజలెవరూ భయపడాల్సిన పనిలేదని ఏమైనా ఇబ్బంది తలెత్తితే వెంటనే 08772236007 నంబర్ కు కాల్ చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీ కళ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మరోవైపు తిరుపతి జిల్లాలో భూమి కంపించిన విషయాన్ని నేషనల్ సెంటర్ ఫర్ సెస్మోలజీ ధ్రువీకరించింది. గురువారం రాత్రి 8 గంటల 43 నిమిషాలకు భూ ప్రకంపనాలు చోటు చేసుకున్నాయని వెల్లడించింది. దీని తీవ్రత రిక్టర్‌స్కేలుపై 3.9గా నమోదైనట్లు తెలిపింది. ఇదే సమయంలో జపాన్‌లోనూ భూకంపం వచ్చినట్లు అధికారులు తెలిపారు. చిత్తూరు, తిరుపతి జిల్లాలో భూప్రకంపనలు ఇదే తొలిసారేమీ కాదు. గతంలోనూ పలుమార్లు ఇలా భూమి కంపించినట్లు స్థానికులు చెబుతున్నారు. రాత్రివేళ నిద్రకు ఉపక్రమించే సమయంలో భూమి కంపించడంతో భయపడిపోయినట్లు స్థానికులు చెబుతున్నారు.

# చైతన్య పురిలో వివాహిత ఆత్మహత్య యత్నం

### – ఆలస్యంగా బయటపడ్డ వైనం

**హైదరాబాద్** చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో భర్త, అత్త మామాల వేధింపులు భరించలేక ఊహ (23) అనే వివాహిత నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్య యత్నం చేసింది. విషయం తెలుసుకున్న యువతి బంధువులు యువతిని చికిత్స నిమిత్తం మలక్ పేట లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మంగళవారం హాస్పిటల్ వద్దకు వచ్చిన భర్త స్నేహితులను యువతి తల్లిదండ్రులు ప్రశ్నించగా …యువతి కుటుంబ సభ్యులను ,బందువులపై దాడిచేసి చితకబాదిన భర్త స్నేహితులు. సిసి కెమెరాలో దాడి దృశ్యాలు రికార్డయ్యాయి. సూర్యాపేట జిల్లా కు చెందిన బుర్ర తిరుమలేష్(27) బందువులమ్మాయి అయిన ఊహ ను నాలుగు సంవత్సరాలు క్రితం ప్రేమ పేరుతో మోసగించి, గర్భవతిని చేసి అబార్షన్ చేయించగా పెద్దల సమక్షంలో మాట్లాడి వివాహం చేయించారు. ఈ వివాహం మొదటి నుంచి ఇష్టంలేని అబ్బాయి తల్లిదండ్రులు అన్నదమ్ములు తరచు తమ భార్య భర్తల మధ్య తగాదాలు సృష్టించి,వరకట్న వేధింపులు చేస్తూ హింసించడం జరిగిందని బాధిత యువతి, యువతి కుటుంబ సభ్యులు మీడియా ముఖంగా ఆరోపించారు. మలక్ పేట పోలీసు స్టేషన్ లో దాడి ఘటన పై ఫిర్యాదు చేస్తే పోలీసులు పట్టించుకోకుండా ఇరు వర్గాలపై కేసు నమోదు చేయడం ఏంటని ప్రశ్నించారు. తన భర్త తనకు ఫోన్ చేసి మీా కుటుంబ సభ్యులను,నిన్ను ,బాబు ను అందరిని అంతం చేస్తానని బెదిరించడని బాధితురాలు వాపోయింది. తనకు తన కుమారుడికి న్యాయం చేయాలని యువతి కోరారు. చైతన్య పురి పోలీసు స్టేషన్ లో యువతి పిర్యాదు చేసినట్లు తెలిపారు.

# సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల** కోరుట్ల నియోజకవర్గం కల్లూరు గ్రామంలో ఎంజిఎన్ఆర్ ఈజిఎస్ నిధులు ద్వారా మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు బుధవారం పరిశీలించారు.. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు మహిళలు తమ ఊరికి సిసి రోడ్డును మంజూరు చేయించినందుకు కృష్ణారావుకు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో కృష్ణారావు తోపాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, కల్లూరు ఎంపీటీసీ సభ్యురాలు చిట్నేని లత రమేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకటేష్, నరసయ్య, నారాయణ, రసూల్, తదితరులు పాల్గొన్నారు

# సమయ పాలన పాటించని పొలకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది



**సి. బెలగల్** సి. బెలగల్ మండలంలోని పొలకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది సమయ పాలన పాటించడం లేదు. పొలకల్ ఆరోగ్య కేంద్రంలో24 గంటలు సేవలు అందించాలి.కానీ వైద్య సిబ్బంది ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వుండాలి కానీ పొలకల్ వైద్య సిబ్బందిని మాత్రం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3:30 వరకు అందుబాటులో వుంటున్నారు. మంగళ వారం కూడా మధ్యాహ్నం 3:45 సమయంలో వైద్య సిబ్బంది లేక ఖాళీ కుర్చీలు దర్శనమిస్తునాయి. ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో కూడా ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొనకుండా కేవలం ఆశ కార్యకర్తలతో నిర్వహించారు. అదే విషయాన్ని డాక్టర్ హరిచంద్రుడు ని విలేఖర్లు ప్రశ్నించగా హాస్పిటల్ సిబ్బంది టిఫిన్ చేయడానికి వెళ్ళారు అని పొంతన లేని సమాధానం చెప్పారు. సాయంత్రం సమయాలలో అత్యవసర కేసులు వస్తే తప్పని పరిస్థితుల్లో బెలగల్, గూడూరు వెళ్ళ వలసి వస్తుంది. ఇప్పటికే పలు మార్లు ఇదే విషయాన్ని పత్రికలో వచ్చిన ఇప్పటికైనా తీరు మార్చుకోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పైన ఇప్పటికైనా స్పందించి జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలి ప్రజలు కోరారు.

# కోట ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగిన సరస్వతి పూజ కార్యక్రమం

**నందికొట్కూరు :** నందికొట్కూరు పట్టణంలోని స్థానిక బైరెడ్డి నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోట నందు పదవ తరగతి విద్యార్థుల కొరకు ప్రతి సంవత్సరం జరుగుతున్నట్లుగానే ఈ రోజు సరస్వతి పూజ కార్యక్రమం పూజారి వంశీ స్వామి సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. అనంతరం పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీనాథ్ పెరుమాళ్ళ ఆద్వర్యంలో నిర్వహించిన ఈ వీడ్కోలు కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు సలీం భాష విద్యార్థులకు దిశా నిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగి ఉంటేనే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని, చిన్న వయస్సులో చెడు వ్యసనాలకు లోను కాకూడదని పేర్కొన్నారు. పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ మద్దిలేటి ఆచారి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్యార్థులు సెల్ ఫోన్ లకు బానిస అవుతున్నారని దాని వల్ల చదువు పాడవుతుంది అని సెల్ ఫోన్ లు పక్కన పెట్టి చదువుపై దృష్టి పెట్టాలని తద్వారా పదవ తరగతి లో మంచి ఫలితాలు సాధించాలని కోరారు. తదనంతరము పాఠశాల ఉపాధ్యాయులు సబ్జెక్ట్ వారిగా విద్యార్థులకు సలహాలు సూచనలు చేశారు.తర్వాత పదవ తరగతి విద్యార్థులకు ముఖ్య అతిథులు హాల్ టికెట్ లు పంపిణీ చేశారు.అలాగే ఓం శాంతి సంస్థ ప్రతినిధి గోపాల్ ఆర్థిక సౌజన్యంతో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు పెన్నులు బహూకరించారు.తరవాత నిర్వాహక కమిటీ వారు విద్యార్థులకు మిఠాయి పంపిణీ చేశారు.తర్వాత విద్యార్థులు కాసేపు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.చివరగా తమకు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సాలమ్మ, అరుణా విజయ భారతి, లలితమ్మ, సరోజినీ దేవి, శంషాద్ బేగం,ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, శ్రీనాథ్, మల్లిఖార్జున రెడ్డి, నాగ శేషులు, రికార్డు సహాయకులు మురళీ కృష్ణ, యోగా ఇన్స్ ట్రక్చర్ సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

# 12నుంచి రంజాన్ మాసం ఉద్యోగులకు వెసలుబాటు

**హైదరాబాద్ :** ఈ నెల 12 మంగళవారం నుంచి పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ముస్లిం ఉద్యోగులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. అన్ని ప్రభుత్వ శాఖల్లో పని చేస్తోన్న రెగ్యులర్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు విధుల నుంచి గంట ముందే ఇంటికి వెళ్లేలా వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మార్చి 12 నుంచి ఏప్రిల్ 14వ తేదీ వరకు ముస్లిం ఉద్యోగులు సాయంత్రం 4 గంటలకే తమ విధులు ముగించుకుని ఇంటికి వెళ్లొచ్చని ఉత్తర్వుల్లో పేర్కొంది.

కాగా, నెలవంక దర్శనం మరుసటి రోజు నుంచి ఉపవాస దీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇస్లాంలో రంజాన్ మాసానికి అత్యంత ప్రాధాన్యత ఉంది. దివ్య గ్రంథమైన పవిత్ర ఖురాన్ ఈ మాసంలోనే దివి నుంచి భువిపైకి అవతరించగా.. దీనికి ప్రతీకగానే ఈ మాసంలో ముస్లింలు కఠిన ఉపవాసాలు ఆచరిస్తారు. రంజాన్ మాసంలో సూర్యోదయానికి ముందు ముస్లింలు ఉపవాస దీక్షను ప్రారంభించి ప్రార్థనల్లో పాల్గొంటారు. సాయంత్రం సూర్యాస్తమయం అనంతరం ఉపవాస దీక్షను విరమిస్తారు.

# పెద్దపల్లి కాంగ్రెస్ లోక్ సభ ఎంపీగా
# ఊట్ల వరప్రసాద్ ముందంజ

## రేసులో ఊట్ల వరప్రసాద్ మాదిగ టాప్

**- పరిశీలనలో గడ్డ వంశీ, సుగుణకుమారి**

**- వరప్రసాద్ వైపే మొగ్గుచూపుతున్న కాంగ్రెస్ అధిష్టానం**





**పెద్దపల్లి (ప్రశ్న న్యూస్)** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి ఎంపికపై తర్జనభర్జన పడుతుంది. ముఖ్యంగా గాంధీభవన్ వర్గాలు ఢిల్లీకి ముగ్గురి పేర్లు సిఫార్సు చేయడం జరిగింది. వారిలో మొదటి పేరు యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి ఊట్ల వరప్రసాద్ మాదిగ, రెండవ పేరు వివేక్ తనయుడు గడ్డం వంశీ క్రిష్ణ, మూడవ పేరు మాజీ ఎంపీ సీహెచ్.సుగుణ కుమారి ముఖ్యంగా వీళ్ల పేర్లను పరిశీలన చేస్తున్నారు. ఇంకా చాలా మంది ఆశవహులు ఉన్నా అన్ని వడపోతలు పూర్తి చేసుకొని చివరి దశలో వీరి పేర్లు పరిశీలనలో ఉన్నాయి. వీరి ముగ్గురి గురించి ప్రత్యేకంగా ప్రజలలో అభిప్రాయ సేకరణ నిర్వహించి, ప్రజల మనసులను తెలుసుకోవడం జరిగింది.

**ఊట్ల వరప్రసాద్ మాదిగకు 10కి 9 రేటింగ్ :**

ఊట్ల వరప్రసాద్ గురించి తెలుసుకుంటే ప్రజలలో పాజిటీవ్ రెస్పాన్స్ రావడం జరిగింది. ప్రజలు చెప్పిన విషయాలు అన్నిటికన్నా ముఖ్యం స్థానికుడు, పార్టీ కోసం ఊట్ల వరప్రసాద్ వాళ్ల నాన్న ఎజికల్ రాజు కాంగ్రెస్ పార్టీ నాయకునిగా అనేక దశాబ్దాలుగా, ఆయన తదనంతరం వరప్రసాద్ కాంగ్రెస్ పార్టీకి సేవలు చేశారు, చేస్తున్నారు. వరప్రసాద్ తల్లిదండ్రులది ఆదర్శ వివాహము. తండ్రి మాదిగ సామాజిక వర్గం, తల్లి గంగపుత్ర కులము కావడం వలన, ఒకవేళ కాంగ్రెస్ పార్టీ గనుక వరప్రసాద్ కి టిక్కెట్ ఇస్తే పెద్దపల్లి పార్లమెంట్ లో అత్యధికంగా గల రెండు కులాలు కలిసి వరప్రసాద్ ని అత్యధిక మెజారిటీ తో గెలిపించుకుంటాం అని తెలియజేయడం జరిగింది. పార్టీ కష్టకాలంలో పార్టీ వెన్నంటే ఉండి పెద్దపల్లి పార్ల మెంటు పరిధిలో యువ నాయకునిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపుని తెచ్చుకోవడం జరిగింది. పెద్దపల్లి లోక్ సభ అభ్యర్థిగా ఊట్ల వరప్రసాద్ మాదిగ వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారు.



**గడ్డం వంశీక్రిష్ణకు 4 రేటింగ్..**

కాకా వెంకటస్వామి వారసత్వంలో వివేక్ తనయుడిగా నెపో కిడ్ గా రాజకీయాలలోకి రావడం జరిగింది. ప్రజల్లో, పార్టీ నాయకులలో తన గురించి అడుగగా చాలా వ్యతిరేకత కనపడింది. పార్టీ కి ఎటువంటి సేవ చేయకుండా తండ్రి చెన్నూరు ఎమ్మెల్యే, పెదనాన్న బెల్లంపల్లి ఎమ్మెల్యే ఉండటం, మొదటగా వివేక్ కుటుంబం కాంగ్రెస్ నుండి టీఆర్ఎస్, తరువాత టీఆర్ఎస్ నుండి కాంగ్రెస్, మళ్లీ టీఆర్ఎస్, అక్కడ నుండి బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా ఉందని కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వివేక్ కుటుంబాన్ని పెద్దపల్లి పార్లమెంట్ ప్రజలు, అసలు సిసలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నమ్మడం లేదు. మళ్లీ కేంద్రంలో బీజేపీ వస్తే వివేక్ కుటుంబం పార్టీ మారరని గ్యారంటీ ఎవరన్నా ఇస్తారా అని ప్రజలే అడగటం జరిగింది. నెపోకిడ్ కోసం ఏకంగా 50 కోట్ల రూపాయలకు బేరం పెట్టినట్లు ప్రజల గుసగుసలు. వంశీక్రిష్ణను మొదటగా పార్టీకి సేవ చేయాలని ప్రజలందరి అభిప్రాయం. గడ్డం వంశీ క్రిష్ణకు పార్లమెంట్ అభ్యర్థిగా ప్రజలు ఇచ్చిన మార్కులు 4/10.

**సీహెచ్.సుగుణకుమారి 4 రేటింగ్ :**



కాకా వెంకటస్వామి మీద కోపంతో రెండు సార్లు ఎంపీగా గెలవడం జరిగింది. ప్రజలు ఈమెను దాదాపుగా మర్చిపోవడం జరిగింది. రెండు సార్లు ఎంపీ గా గెలిచిన మాదిగ జాతికి రూపాయి ఎత్తు కూడా పని చేయలేదని, తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారు. రాజకీయాలు వదిలేసి దుబాయిలో స్థిరపడ్డ వ్యక్తి, ఎన్నికల సమయంలో పోటీ చేస్తా అని రావడం పట్ల, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అసహనం వ్యక్తం చేశారు. ఈమెకు టిక్కెట్ ఇస్తే ఆ టిక్కెట్ బూడిదలో పోసిన పన్నీరు లెక్కనే అవుతుందని అన్నారు. వైద్య వృత్తి తప్ప ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యం సుగుణకుమారికి లేదని అన్నారు. సుగుణకుమారి కి ప్రజలు ఇచ్చిన మార్కులు 4/10. దీన్ని బట్టి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం స్థానికంగా ఉండే నాయకుడు ఊట్ల వరప్రసాద్ మాదిగకు టిక్కెట్ ఇస్తే గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అత్యధిక ప్రజల అభిప్రాయం.

## తిరుపతి బాల మందిర్ పాఠశాలలో
## 4వ తరగతి విద్యార్థి మిస్సింగ్..

**భాకరపేట చెరువులో మృతదేహం లభ్యం**

**తిరుపతి** తిరుపతిలోని బాల మందిర్ పాఠశాల బాలుడు మిస్సింగ్ అయ్యాడు. రేణిగుంట బుగ్గ వీధికి చెందిన 4 వ తరగతి చదువుతున్న కె.ముని నిరంజన్ (9), బాల మందిర్ పాఠశాల విద్యనభ్యసిస్తున్న విద్యార్థి. అదే పాఠశాలలో 6వ తరగతి విద్యార్థి సతీష్ తో పాటు భాకరాపేటకు ముని నిరంజన్ వెళ్లాడు. బాలుడిని భాకరాపేటలో బస్సు ఎక్కించి పంపినట్లు సతీష్ చెబుతున్నాడు. బాలుడి ఆచూకీ దొరకకపోవడంతో వెస్ట్ పోలీస్ స్టేషన్ లో తల్లి స్వాతి ఫిర్యాదు చేయడంతో, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గురువారం ఉదయం భాకరాపేట చెరువులో ముని నిరంజన్ మృతదేహాన్ని భాకరాపేట పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## నెల్లూరులో గవర్నర్ అబ్దుల్ నజీర్..

**నెల్లూరు** ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ నెల్లూరులో పర్యటించారు. శ్రీ వెంకటేశ్వర కస్తూర్బా కళాక్షేత్రంలో జరిగిన ఖఓ సూరజ్ పోర్టల్ ప్రారంభ కార్యక్రమంలో గవర్నర్ పాల్గొన్నారు. విజయవాడ నుండి హెలికాప్టర్లో పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో దిగిన అబ్దుల్ నజీర్ దంపతులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి, కలెక్టర్ హరి నారాయణ్, ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి ఘన స్వాగతం పలికారు.

## నానక్ రామ్ గూడలో
## భారీగా గంజాయితో పాటు కరెన్సీ పట్టివేత

**సైబరాబాద్** నానాక్ రామ్ గూడలో సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు దాడులు జరిపారు. 20 కేజీల గంజాయి తో పాటు 20 లక్షల నగదు ను పట్టుకున్నారు. నిందితురాలు నీతు భాయ్ ను అరెస్ట్ చేసారు. నీతు భాయ్ ఇంట్లోను 20 కేజీల గంజాయి తో పాటు 20 లక్షల నగదు సీజ్ చేసారు. ఎన్డీపిఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గతంలో రెండు సార్లు గంజాయి స్మగ్లింగ్ చేస్తూ నీతు భాయ్ పట్టుబడినట్లు సమాచారం

## హైదరాబాద్‌లో మరో
## హిట్ అండ్ రన్ కేసు

**హైదరాబాద్** హైదరాబాద్ లో మరో హిట్ అండ్ రన్ కేసు నమోదయింది. లంగర్ హౌజ్ టిప్పుఖాన్ పూల్ బ్రిడ్జ్ వద్ద మోటర్ సైకిల్ ను గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ఘటనలో మోటర్ సైకిల్ పై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయాపడినవారిని హుటాహుటిన అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు. వారిద్దరూ ఓ హోటల్ లో వేయిటర్లుగా పని చేస్తున్నారు.

## ఎంబిఎ విద్యార్థిని అనుమానాస్పద మృతి

**హైదరాబాద్** ములుగు జిల్లా కు చెందిన ఎంబిఎ విద్యార్థిని దిల్ సుఖ్ నగర్ లోని ప్రయివేటు ఉమెన్స్ హాస్టల్ లో ఉంటూ బలవన్మరణానికి పాల్పడివంది. యువతి మృతి పై కుటుంబసభ్యులు చైతన్య పురి పోలీసులకు ఫిర్యాదు చేపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని , పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రి కి తరలించారు. పోస్టు మార్టం నివేదిక తదనంతరం పూర్తి వివరాలు తెలియజేస్తామని చైతన్య పురి పోలీసులు తెలిపారు.

## ఘనంగా కంటోన్మెంట్‌లో మహిళాదినోత్సవం

**సికింద్రాబాద్** సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. మారేడ్ పల్లి షెనాయి మైదానంలో మోండా కార్పొరేటర్ కొంతం దీపికా ఆధ్వర్యంలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకలు, క్రీడా పోటీలలో పెద్ద ఎత్తున మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. డీజే పాటలకు స్టెప్పులేసారు. ముఖ్యఅతిథిగా కంటోన్మెంట్ బీజేపీ ఎమ్మెల్యే కాంటెస్టడ్ అభ్యర్థి శ్రీ గణేష్ హాజరై మాట్లాడుతూ మహిళా భివృద్ధి తోనే దేశాభివృద్ధి సాధ్యమని, మహిళలు అన్నిరంగాలలో రాణించాలని పిలుపు నిచ్చారు. కేవలం మహిళా దినోత్సవం నాడే కాకుండా ప్రతి రోజూ ఇలాంటి వాతావరణమే ఉండాలని మహిళలంతా కలసి మెలసి ఉండాలని సూచించారు. మహిళలతో కలసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

## పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ టికెట్
## గడ్డం వంశీకి ఇవ్వాలి

**- బిసీ పోరాట సమితి మద్దతు**

**పెద్దపల్లి** యువనేత గడ్డం వంశీకి బీసీ పోరాట సమితి మద్దతిస్తుందని బిసి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మహేందర్ తెలిపారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ యువనేత గడ్డం వంశీకి కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇవ్వాలని అదిస్టానాన్ని కోరుతున్నామ న్నారు. పెద్దపల్లి పార్లమెంట్ స్థానాన్ని వంశీకృష్ణకి ఇస్తే పార్లమెంటు పరిధిలో పరిశ్రమలు, నిరుద్యో గులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయ న్నారు. వంశీకృష్ణ తన తాత ఆశయాలకు అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తాడని పేర్కొ న్నారు. విశాఖ ట్రస్టు ద్వారా రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. గత 50 ఏళ్ళుగా పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో జరిగిన అభివృద్ధి అంతా కూడా కాకా వెంకటస్వామి, మాజీ ఎంపీ, ప్రస్తుత ఎమ్మెల్యే వివేక్ హయాంలోనే జరిగిందన్నారు.

వంశీకృష్ణకు టికెట్ ఇచ్చినట్లయితే భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎలువాక రాజయ్య, నాయకులు భూషణవేని సురేష్ గౌడ్, దొడ్డపల్లి జగదీష్, తూముల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మారేడుగొండలో
## గ్రామ సర్వే

**గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం**

పెద్దపల్లి గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరమును మూడవరోజు మారేడుగొండలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మారేడుగొండ లో గ్రామ సర్వే నిర్వహించారు. ఇందులో ఏ.మధుసూదన్ హెల్త్ ఎడ్యుకేటర్ కే ప్రభాకర్ డిపి పిఎం మధుసూదన్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు ఎర్లీ టు బెడ్ ఎర్లీ టు రైస్, సీజనల్ ఫుడ్స్ తినాలని, ప్రతి రోజు ఒక గ్రుడ్డు, ఆరెంజ్ జ్యూస్ తాగాలని హెల్త్ టిప్స్ చెప్పారు. వారానికి మించి దగ్గు, జ్వరం, ఆకలి లేకపోవడం, రాత్రిపూట చెమటలు పట్టడం, బరువు తగ్గడం మొదలగునవి టిబి లక్షణాలు అని విద్యార్థులకు తెలియజేశారు

ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఏం.ఏ. సమద్, ఉద్యపాకురాలు ఆమని ఎన్.ఎస్.ఎస్ వాలంటరీస్ పాల్గొన్నారు.

## రకరకాలుగా మద్యం బ్రాండ్‌లు
## కావాల్సిన బ్రాండ్ కరువే

**- అదనంగా రేట్లు వసూళ్లతో భారం**

**విజయవాడ :** ఎపిలో మద్యం ప్రియులకు చుక్కలు చూపిస్తున్నారు. ఉన్న సరుకునేకొని తాగాల్సిన దుస్థితి ఏర్పడింది. షాపుల్లో ఎక్కడా లేని బ్రాండ్లు దర్శనమిస్తున్నాయి. ప్రస్తుతం మద్యం విక్రయాల పరిస్థితి చూస్తుంటే మద్యం ప్రియులు ఓవైపు ఆశ్చర్యం, మరోవైపు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏ దుకాణంలో కూడా అన్ని బ్రాండ్‌లు అందుబాటులో లేవు. ఆ మాటకొస్తే ఎప్పుడూ చూడని, వినని నాలుగు బ్రాండ్‌లు మాత్రం టేబుల్‌పై ఉంచుతారు. మద్యం ప్రియులు తమకు అందుబాటులో ఉన్న ధర మద్యం బాటిల్‌ను కొనాలి. లేదంటే ఇంటికెళ్లాలి. ఇలా ఒకటో, రెండో దుకాణాల్లో కాదు. అన్ని దుకాణాల్లో పరిస్థితి ఇలాగే కొనసాగుతోంది. మద్యం దుకాణాలను ఏపీ బేవరీస్ కార్పొరేషన్ లిమిటెడ్ నేతృత్వంలో ప్రభుత్వమే నిర్వహిస్తోంది. ప్రభుత్వ నిర్వహణ కాబట్టి అన్ని బ్రాండ్‌లు అందుబాటులో ఉండి, కచ్చితంగా ఎమ్మార్పీ అమలవుతుందని మద్యంప్రియులు ఆశపడ్డారు. అంతా ఉత్తిదే అని నాలుగు నెలల్లోనే తెలుసుకున్నారు. దుకాణాల్లో అందుబాటులో ఉన్న మద్యం కంపెనీ పేరును ఈ ప్రాంతం వారు ఇంతవరకు వినలేదు, చూడలేదంటున్నారు. దశల వారీ చర్యలతో సంపూర్ణ మద్యపాన నిషేధం ప్రభుత్వ లక్ష్యంగా ప్రకటించారు. దుకాణాలు తగ్గించి ప్రభుత్వమే నిర్వహిస్తుండడంతో నాణ్యత, ధరల్లో ఏమాత్రం తేడా ఉండదని ఎక్సైజ్ అధికారులు చేసిన వ్యాఖ్యలు నమ్మవక్యం కావడం లేదు. ఎందుకంటే బ్రాండ్ ఏదైనా ఎంఆర్‌పీ కంటే ప్రతి బాటిల్‌పై రూ.20 అదనంగా వసూలు చేస్తున్నారు. క్వార్టర్ బాటిల్, ఆపై బాటిళ్లపై ఈ మోత పడుతుంది. తమకు తెలిసిన బ్రాండ్‌ల మద్యం ఉందంటే మద్యంప్రియులకు పండగే. అలాంటి పండగ కనుమరుగై మూడు నెలలు దాటిపోయింది. అవే బ్రాండ్ మద్యం బార్లలో మాత్రం దొరుకుతుండడం గమనార్హం. కొత్తగా వింటున్న బ్రాండ్ మద్యం క్వార్టర్ నుంచి ఆపై అందుబాటులో ఉండే ప్రతి బాటిల్‌పై 20 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారు. పొంతన లేని ధరలు, గుర్తుండని బ్రాండ్ మద్యంతో మద్యంప్రియుల తాత్కాలిక ఆనందం ఆవిరవుతోంది. ఇలా ధరలు పెంచి అమ్మకాలు సాగించడం వల్ల అదనపు భారం మోయాల్సి వస్తున్నట్లు తెలుస్తోంది. ఏ బ్రాండ్ మద్యం అయినా ఎమ్మార్పీకి విక్రయించాలి. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎక్సైజ్ అధికారులు అన్నారు.

## గర్భవతులు పౌష్టాకాహారం తీసుకోవాలి

**అనంతపురం :** గర్భవతులు మంచి పౌష్టికమైన ఆహారం, ఆకుకూరలు, తాజా పళ్లు తినాలని ఐసిడిఎస్‌అధికారులు సూచించారు. కోడిగుడ్లు, రాగి జావలను క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. రక్తహీనతతో బాధపడే మహిళలు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకుంటూ.. క్రమపద్ధతి ప్రకారం పళ్ళు, కూరగాయలు తినాలని సూచించారు. పిల్లలకు తల్లి పాలే పౌష్టికాహారమని.. బాలింతలు కాన్పు అయిన రోజు నుండి క్రమం తప్పకుండా పిల్లలకు తల్లి పాలు పట్టించాలని చెప్పారు. డబ్బా పాలు ఉపయోగించడం వలన పిల్లలు అనేక రోగాల బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

## మాదిగజాతిని మోసం చేసిన పాలకులు

**అనంతపురం :** ఎస్సీ వర్గీకరణతో పాటు భూ పోరాటం మీద మాదిగ దండోరా ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేశామని మాదిగ దండోరా జిల్లా నాయకులు అన్నారు.ఎంఆర్‌పిఎస్ మాదిగ దండోరా ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించామని అన్నారు. దళితుల పక్షాన ఎవరు ఉంటారో వారికే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ 5 సంవత్సరాల కాలంలో ఎస్సీ వర్గీకరణ అంశంలో ఏ మాత్రం దళితులకు న్యాయం జరగలేదని మాదిగ జాతి ఓట్లతో గద్దెనెక్కిన రాజకీయ నాయకులు మాదిగ జాతిని నట్టేట ముంచేశారని ఆగ్రహాన్ని వ్యక్తపరిచారు. అధికారంలో ఉన్న పార్టీ ఇంత వరకు ఎస్సీ వర్గీకరణ చేయలేదన్నారు. కనీసం మాదిగలను గుర్తించిన పాపాన పోలేదని పేర్కొన్నారు.

## వాడపల్లి ఉత్సవాలకు ఏర్పాట్లు

**ఆత్రేయపురం :** వాడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక కల్యాణోత్సవాల ను ఏప్రిల్ మాసంలో నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నట్టు ఆలయ నిర్వాహకులు తెలిపారు. వారం రోజులపాటు జరిగే స్వామివారి కల్యాణోత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుంచి లక్షలాదిమంది భక్తులు తరలిరానున్నారు. ఉత్సవాలకు సంబంధించిన ప్రాథమిక అంచనాలతో టెండర్ల ద్వారా స్వాగతద్వారాలు, పుష్పాలు, విద్యుత్ అలంకరణ, మేళతాళాలు తదితర పనులపై అంచనాలు రూపొందించి దేవదాయ శాఖ కమిషనర్‌కు పంపించినట్టు ఈవో తెలిపారు. కమిషనర్ అనుమతి మేరకు ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తామన్నారు.

## విభజన సమస్యలపై ఏం హామీ ఇచ్చారు: తులసిరెడ్డి

**అమరావతి :** హోదా ఐదేళ్లు కాదు పదేళ్లు ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టిన బీజేపీ ఇప్పుడు తమపై ఎదురుదాడి చేయడం సరికాదని కాంగ్రెస్ నేత తులసిరెడ్డి అన్నారు. టిడిపి-జనసేన పొత్తులు పెట్టుకున్నందున విబజన హామీలపై బిజెపి నుంచి స్పష్టత కోరాలని అన్నారు. కేంద్రం ఏపీని ఆదుకోవాల్సింది పోయి ఇప్పటికీ మాటలు మాత్రమే చెబుతోందని అన్నారు. తాము విభజన చట్టంలో ఉన్నవే అడుగుతున్నామని అన్నారు. హోదా, రాయితీలు ఇవ్వలేమని ఆర్థిక మంత్రి గతంలోనే నిర్మొహమాటంగా ప్రకటించారని దీనిపై కూడా స్పష్టమైన హామీని పొందాలని సూచించారు. ఏపీకి పారిశ్రామిక రాయితీలు ఎందుకు ఇవ్వరని తులసిరెడ్డి ప్రశ్నించారు. అధికార వైయస్‌ఆర్‌సీపీ ద్వంద వైఖరి అవలంబిస్తోందని దుయ్యబట్టారు. మోదీపై విశ్వాసం ఉందంటూనే ఆయనపై అవిశ్వాసం ఎలా పెడతారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏం చేస్తారో టిడిపి-జనసేనలు చెప్పాలని అన్నారు.

## టిడిపిలో చేరిన కర్నూలు వైకాపా ఎంపి

**- సంజీవ్ కుమార్‌కు కండువా కప్పి ఆహ్వానించిన బాబు**

**అమరావతి :** వైకాపాకు చెందిన కర్నూలు ఎంపీ సంజీవ్‌కుమార్ తెదేపాలో చేరారు. ఆ పార్టీ అధినేత చంద్రబాబు పసుపు కండువా కప్పి సాదరంగా ఆయన్ను ఆహ్వానించారు. వైకాపాలో బీసీలకు అన్యాయం జరుగుతోందంటూ కొద్దిరోజుల క్రితం ఆ పార్టీకి సంజీవ్‌కుమార్ రాజీనామా చేశారు. తెదేపాలో చేరిన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. 'వైకాపా పాలనలో ఉత్తుత్తి సామాజిక న్యాయమే జరుగుతోంది. అక్కడ బీసీలకు పదవులు ఉంటాయి కానీ అధికారాలు ఉండవు. కర్నూలు అభివృద్ధి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే తెదేపాలో చేరా. నగరం నుంచి వలసలు నివారించలేకపోయాననే బాధ ఉంది. తాగునీరు కూడా ఇవ్వలేకపోయా. సీఎం అపాయింట్‌మెంట్ దొరకడం కూడా కష్టమే' అని అన్నారు.

## పది అసెంబ్లీ సీట్లలో బిజెపి పోటీ
## దాదాపుగా ఖరారైన అభ్యర్థుల జాబితా

**అమరావతి :** రాష్ట్రంలో భాజపా పోటీ చేసే పది అసెంబ్లీ స్థానాలు దాదాపుగా ఖరారయ్యాయి. విశాఖ నార్త్, శ్రీకాకుళం, పాడేరు, అనపర్తి, కైకలూరు, విజయవాడ వెస్ట్, బద్వేలు, జమ్మల మడుగు, ధర్మవరం, ఆదోని నియోజకవర్గాల నుంచి ఆ పార్టీ పోటీ చేయనుంది. చివరి నిమిషంలో ఒకటి, రెండు స్థానాల్లో మార్పులు జరిగేందుకు అవకాశం ఉంది. విశాఖ నార్త్ నుంచి సీనియర్ నేత విష్ణుకుమార్‌రాజుతో పాటు మరొకరి పేరు, కైకలూరు నుంచి పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు సోమువీర్రాజు, జమ్మలమడుగు నుంచి మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డి, బద్వేలు నుంచి సురేష్, ధర్మవరం నుంచి మాజీ ఎమ్మెల్యే వరదాపురం సూరి (గోనుగుంట్ల సూర్యనారాయణ), ఆదోని నుంచి కర్నూలు జిల్లా భాజపా అధ్యక్షుడు కొనిగిరి నీలకంఠం, శ్రీకాకుళం నుంచి పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.సురేంద్రమోహన్ పేర్లు పరిశీలనలో ఉన్నాయి.

## పూలమొక్కలతో లాభాలు

**వరంగల్ రూరల్ :** గ్రామపంచాయతీ నర్సరీల్లో ఎక్కువగా పూల మొక్కలు అందుబాటులో ఉండే విధంగా పెంచాలని అధికారులు అన్నారు. ఆయా గ్రామాల్లోని నర్సరీలు, డంపింగ్ యార్డు పనులను పరిశీలించారు. అధికారులకు, ప్రజాప్రతి నిధులకు ఆయన పలు సూచనలు చేశారు. మొక్కలను పెంచేటప్పుడు జాగ్రత్తగా చూసుకో వాలన్నారు. పండుగల సందర్భాల్లో ఎక్కువగా ఉపయోగపడే బంతి, గోరింట పూలను పెంచేందుకు నారు మడులను ఏర్పాటు చేసి పెంచి వాటిని గ్రామాల్లోని ప్రజలకు ఇచ్చినట్లయితే ప్రయోజనకరంగా ఉంటుందని సూచించారు. గ్రామాల్లో చెత్తసేకరణ చేసి నూతనంగా నిర్మించిన డంపింగ్ యార్డుల్లో చెత్త వేసే విధంగాచర్యలు తీసుకో వాలని, గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని ప్రజాప్రతినిధులు, అధికారులను ఆదేశించారు.

# అమ్మో.. భూ వేటగాడు

## సర్వే నెం 30లో ఆ గార్డెన్ భూమి ఎవరిది.?

- 20 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా.?
- జి సి సి భూమిలో కొండిశెట్టి అండ్ బ్రదర్స్.?
- గిరిజనేతర మహిళ పేరుపై పట్టా
- ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా పట్టాలు
- అధికారులకు ఆయన అంటే ఎందుకంత ప్రేమ.?
- జిల్లా కలెక్టర్, అధికారులు స్పందించాలి
- ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలి




**ఎవరి పేరు చెపితే భూమాత భయభ్రాంతులకు గురవుతుందో, ఎవరి పేరు చెపితే రెవెన్యూ అధికారులు ఆశగా కాసుల కోసం ఎదురుచూస్తారో, ఎవరి పేరు చెపితే రెవెన్యూ రికార్డులు విలవిల లాడిపోతాయో, ఎవరి పేరు చెపితే ప్రభుత్వ భూములు సైతం పట్టా భూములుగా మారతాయో... ఆయనే చెరపట్టే భూములకు ఆధ్యుడు, పితామహుడు కొనారా ఏ కొండిశెట్టి నాగేశ్వరరావు ఏ బుజ్జి.**






**భద్రాద్రి (ప్రశ్న న్యూస్ బ్యూరో)** భారత రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ లో ఉన్నది భద్రాచలం ఏజెన్సీ ప్రాంతం. ఈ ప్రాంతంలో గిరిజన తెగల ప్రజలు అత్యధికంగా నివసిస్తుంటారు. ఈ ప్రాంతాన్ని దండకారణ్యం అని కూడా పిలిచేవారు. శ్రీ సీతారామచంద్రస్వామి వారు వనవాస కాలం ఈ దండకారణ్యంలోనే గడిపారు. అంతటి భీకరమైన అరణ్య ప్రాంతం. ఈ ప్రాంతంలో గిరిజనులు అత్యధికంగా నివసిస్తున్నారని, గిరిజన తెగ ప్రజలు భూమిని, అడవులను ఆధారం చేసుకొని జీవిస్తున్నారనే ఉద్దేశంతో వారికి ఏజెన్సీ ప్రాంతంలోని భూములపై పూర్తి హక్కులను రాజ్యాంగం ప్రసాదించింది. ఏజెన్సీ ప్రాంతంలో భూముల అమ్మకాలు, కొనుగోలు చట్ట ప్రకారం నిషేధం. భూమి గిరిజనులకు మాత్రమే హక్కుగా కలిగి ఉంది.

కానీ కొంతమంది వ్యక్తులు గిరిజన ప్రాంతంలో మాకు హక్కులు ఉండకూడదా అని కొంతమంది వ్యక్తులు తమ ఇష్టారాజ్యంగా ఎక్కడ ప్రభుత్వ భూమి కనబడితే అక్కడ కబ్జా చేస్తూ భూ బకాసురులుగా మారారు. ఎందుకు పనికిరాని వ్యక్తులు గిరిజన ప్రాంతంలోని భూములను చెరబట్టి వందల కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించారు. ఏజెన్సీ ప్రాంతంలో పనిచేసే కొంతమంది అధికారులు

భూబకాసురులకు అండగా నిలబడి భూమి ఏదైతే ఏమి మేహునా అని అక్రమార్కులు ఇచ్చే ఆమ్యామ్యాలకు కక్కుర్తి పడి ప్రభుత్వ భూములను, గిరిజన సంపదను దోచిపెడుతున్నారు. ఓ వ్యక్తి మాత్రం భూమి కనబడితే అది నాదే అని పాగా వేయడం పరిపాటిగా మారింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అనే తేడా లేకుండా ఎక్కడపడితే అక్కడ భూకబ్జా చేస్తూ తన అక్రమ భూధందా సామ్రాజ్యాన్ని విస్తరించుకుంటూ ఎస్టేట్ లు నిర్మించుకుంటున్నాడు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో తాను అక్రమంగా కబ్జా చేసిన భూమిలో ఓ కట్టడాన్ని నిర్మిస్తుంటే ఆంధ్రప్రదేశ్ అధికారులు ఆ కట్టడాన్ని కూల్చివేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికారులకు ఉన్న సోయి తెలంగాణ రాష్ట్రంలో పనిచేసే సంబంధిత శాఖల కొంతమంది అధికారులకు లేకపోవడం ఆశ్చర్యం అనిపిస్తుంది. భూమి ఏదైతే నాకేంటి నాది కాదు కదా అనే రీతిలో సుమారు 7 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా చేస్తే నిమ్మకు నీరెత్తినట్లు అధికారులు ఉండడం చూస్తుంటే దీని వెనుక ఆర్థిక పరమైన మూలాలు ఉన్నట్లు అర్థమవుతుంది. భగవాన్ దాస్ కాలనీలో ఓ గార్డెన్ పేరిట సుమారు 7 ఎకరాల భూమిని ఆక్రమించి గిరిజనేతరులైన తన భార్య పేరు మీద పట్టా చేయించుకున్నాడు అంటే ఏ స్థాయి అధికారులను మేనేజ్ చేసి ఉంటాడో అర్థం చేసుకొన వచ్చు. అదే కాకుండా కరోనా సమయాన్ని అడ్డుపెట్టుకొని ప్రభుత్వ వసతి గృహానికి సంబంధించిన స్థలాన్ని కబ్జా చేస్తే ఐటిడిఏ అధికారులు వచ్చి స్వాధీనం చేసుకున్నారు. సర్వేనెంబర్ 30/11%ూ% లో 1.0240 ఎకరాల భూమి, స నెం 30/11%దీ% లో 1.0240 ఎకరాల భూమి, స నెం 30/11%జ% లో 1.0200 ఎకరాల భూమిని తన భార్య పేరు మీద పట్టా చేయడం జరిగింది. సుమారు 7 ఎకరాలుగా కె ఎన్ ఆర్ గార్డెన్ ఉంటే 3.0680 ఎకరాల భూమికి ప్రభుత్వ ధరణి పోర్టల్ నందు పట్టా చూపించడం విచిత్రం. 1/70 చట్టం ఏర్పడిన తర్వాత గిరిజనేతరులకు పట్టా చేయకూడదనే చట్టం చెబుతున్నా అధికారులు ఏ విధంగా పట్టా చేశారో అర్థం కాని విషయం. అలాగే భద్రాచలం గిరిజన సహకార సంస్థకి సంబంధించిన ప్రభుత్వ భూమిలో కొండిశెట్టి అండ్ బ్రదర్స్ తమ విశ్వరూపం ప్రదర్శించి తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి అక్కడ కూడా కొంత భూమిని ఆక్రమించారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అసలు ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులకు పట్టా చేయకూడదని భద్రాచలం రెవెన్యూ అధికారులు సమాచార హక్కు చట్టం ద్వారా తెలియచేశారు. ప్రభుత్వ భూమి, పట్టా భూమి, చెరువు భూమి అనే ఎటువంటి సంబంధం లేకుండా జాగా కనిపిస్తే పాగా వేయడం ఈయన నైజం. భూదందా ద్వారా వచ్చిన డబ్బు, అధికారులు అండదండలు పుష్కలంగా ఉండబట్టి ఎన్ని ఎకరాల భూమిని కబ్జా చేసిన కొంతమంది అధికారులు జి హుజూర్ అని మాట్లాడకుండా ఉండటం వల్ల ఈ కొనారా అండ్ బ్రదర్స్ అరాచకాలు పెట్రేగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. నిరుపేద గిరిజనుడు, గిరిజనేతర ప్రజలు ప్రభుత్వ భూమి ఒక సెంటు వాడుకున్న హడావుడి చేసి ఖాళీ చేయించే రెవెన్యూ, పంచాయతీ అధికారులకు, ఇన్ని ఎకరాల భూమిని కబ్జా చేస్తున్న అధికారుల కండ్లకు కనిపించకపోవడం తీవ్ర ఆక్షేపనీయం. సుమారు 20 కోట్ల రూపాయల విలువ చేసే భూమి ఈ ఒక్క వ్యక్తి చేతిలో కబ్జాకు గురైనా అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఇలాంటి వ్యక్తులు భద్రాచలం పట్టణంలో ప్రభుత్వ భూములను, చెరువులను ఆక్రమించి, అమ్ముకొని అనేకమంది గిరిజనేతర వ్యక్తులు కోట్లాది రూపాయలు సంపాదించుకుంటున్నారు. ఓ వ్యక్తి చేతిలోనే ఇంత ప్రభుత్వ భూమి ఆక్రమణగా ఉంటే, బయటకు రాని విషయాలు, ఎన్ని ఎకరాల భూములు గిరిజనేతరుల పేరుపై పట్టాలు చేయించారో అర్థం కావడం లేదు. గిరిజనులైన, గిరిజనేతరులైన చట్ట ప్రకారం పాటించకుండా తప్పు చేస్తే ఎవరినైనా శిక్షించాల్సిన అవసరం ఉన్నది. తక్షణమే జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు తగు చొరవ తీసుకొని ప్రభుత్వ భూములను, చెరువులను కబ్జా చేసిన వారిపై గిరిజన చట్టాల ప్రకారం చర్యలు తీసుకొని ఆ భూములను స్వాధీనం చేసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ఫుట్ పాత్ ఆక్రమణలు తొలగించండి

**- ఫుట్ పాత్ ఆక్రమణలతో ప్రమాదాల పాలవుతున్న పాదచారులు**

**- మున్సిపాలిటీ కమిషనర్ ను కోరిన సామాజిక కార్యకర్త కర్నె రవి**






**మణుగూరు (ప్రశ్న న్యూస్)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరు మున్సిపాలిటీ ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న ఫుట్ పాత్ లను ఆక్రమించి, వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ కమీషనర్ ను మణుగూరు పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి కోరారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ పాదచారులు నడవడానికి ఇబ్బందులు పడుతున్నారని, ఫుట్ పాత్ ఆక్రమణలతో వేలాది మంది ప్రజలు రోడ్లపైనే నడుస్తూ ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. మణుగూరు మున్సిపాలిటీ కార్యాలయంకు ఫుట్ పాత్ కి కూడా షాప్ యాజమానుల పన్నులు కడుతున్నారని షాప్ యాజమానుల చెప్పడం వింతగా ఉందని, ఫుట్ పాత్ లకు పన్నులు ఎలా కడతారని, ఎలా కట్టించుకుంటారని, ఇలా వసూలు చేసిన దానిపై విచారణ చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. అధికారులు ప్రజల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, సత్వరమే ఆక్రమణలు తొలగించాలని విజ్ఞప్తి చేశారు.

# రేషన్ కార్డులు లేకపోయినా ప్రభుత్వ పథకాలు అందుతాయి

## - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** రేషన్ కార్డులు లేకపోయినప్పటికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని... ఈ విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం హుజూర్‌నగర్‌లో సీతారామస్వామి గుట్ట సమీపంలో 2160 సింగిల్ బెడ్రూం ప్లాట్ల పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేసి పైలాన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ డబుల్ బెడ్రూం ఇళ్లను పూర్తి చేయడంలో నిర్లక్ష్యం వహించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి నియోజకవర్గంలో ప్రతీ ఏడాది 3,500 ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారు. హుజూర్‌నగర్‌లో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మరో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని బయటపడేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. కాళేశ్వరంలో చేసిన తప్పుడు విధానాలతో ప్రస్తుతం నీళ్లు ఉన్నప్పటికీ వాడుకోలేని పరిస్థితి ఉందన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వ తప్పులను ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ధరణి ద్వారా చేసిన ల్యాండ్ మాఫియాను ప్రజల ముందుకు తీసుకు వస్తామన్నారు. భద్రాద్రి, యాదాద్రి పేర్లను దోచుకోవడానికి ఉపయోగించుకున్నారని ఆరోపించారు.

# రాష్ట్రాల సరిహద్దులు దాటుతున్న రేషన్ బియ్యం



**- రైస్ మిల్లర్లలో సన్న బియ్యం గా మారుతున్న రేషన్ బియ్యం**

**- హైదరాబాద్ కి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం**



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** దరిద్రరేఖ దిగువన ఉన్న పేదలు పస్తులు ఉండరాదనే ఉద్దేశంతో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యవసరాలు పంపిణీ చేస్తున్నారు. ప్రభుత్వ ఆశయానికి కొందరు తూట్లు పొడుస్తున్నారు. సరఫరా చేస్తున్న రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తూ కోట్ల రూపాయలు ఆర్జిస్తున్నారు. ముఠాగా ఏర్పడి లారీలు ఆటో ట్రాలీలో జిల్లాలకు తరలిస్తున్నారు. కొంతమంది స్థానికంగా ఉన్న మిల్లర్లకు పంపించి సన్న బియ్యం గ పాలిష్ చేసి హైదరాబాద్ నగరానికి తరలిస్తున్నారు. ఇంత బహిరంగంగా రేషన్ బియ్యం మాఫియా తన ఆగడాలను కొనసాగిస్తున్న కట్టడి చేయడంలో అధికారులు పూర్తిగా విఫలం చెందుతున్నారు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలో అమ్ముతున్న సన్న బియ్యం రేషన్ బియ్యం అది కూడగా సన్నగా పాలిష్ చేసినవే అన్న ఆరోపణలు ఉన్నాయి. దర్జాగా సాగుతున్న వ్యవహారంలో టన్నుల కొద్దీ బియ్యం పక్క దారి పడుతున్నాయి. ఈ బియ్యం తరలింపు ప్రజా పంపిణీ వ్యవస్థలో ప్రత్యేక అధికారులు ఉన్న గోప్యంగా దందా కొనసాగుతుంది. విక్రమార్కులు లేనిపక్షంలో లక్షల సంపాదనతో దొరలు అన్నచందంగా పరిస్థితి మారింది. చాలావరకు కేంద్ర ప్రభుత్వం బియ్యం గురించి పేదలకు తెలియదు. రెగ్యులర్ గా ఇచ్చే రేషన్ సరుకుల కొరకు మాత్రమే పేదలు వెళ్తున్నారు. కేంద్రం ఇస్తున్న బియ్యం గురించి చాలాచోట్ల చెప్పడం లేదు. రెండుసార్లు ఇవ్వాల్సిన ఒకసారి మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. ప్రజలకు ఇవ్వాల్సిన కోటాను తగ్గించి రైస్ మిల్లర్లకు అమ్ముకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా అధికారుల పర్యవేక్షణ లేకపోవడం అక్రమ రవాణా విషయంలో వ్యవహరిస్తున్నట్టడంతో బోర్డర్ చెక్ పోస్ట్ లు దాటుతుండ%శీ% గమనార్హం. ఈ విషయంలో సివిల్ సప్లై శాఖ అధికారులు కుమ్మక్కవుతున్నట్లు సమాచారం లేకపోలేదు. పట్టణాల్లో కొంతవరకు నెలా నెలా రెండుసార్లు బియ్యం పంపిణీ జరుగుతుంది. కానీ రైస్ మిల్లకు దారిమలుతుంది. పోలీసుల సహకారంతో తనిఖీలు నిర్వహించి పోరుగు రాష్ట్రాలకు లారీల్లో అక్రమంగా రేషన్ బియ్యం తరలిపోతుంది. ఎక్కడికి అక్కడ అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్న మాఫియా మాత్రం కొంతమంది అవినీతి అధికారుల ను అడ్డం పెట్టుకొని తన ఆగడాలను సాగిస్తోంది. బియ్యం లారీలకు అర కిలో మీటర్ ముందు కారులో ప్రయాణిస్తుంటారు. ఇందుకు అవసరమైన మేర డబ్బును లారీ యజమానులకు డ్రైవర్లకు ఇస్తున్నట్టు సమాచారం. అందువల్లే పోలీసులు అధికారులు పట్టుబడినప్పుడు సభ్యుల పేర్లు చెప్పడం లేదని పౌరసరఫరాల అధికారులే అంటున్నారు. ప్రజల అవసరాల కొరకు ప్రభుత్వం పంపిణీ చేసే బియ్యం దారిమలుతున్నట్టు ప్రజల ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా అరికడతారనేది బేతాళుడి ప్రశ్నగానేమిగిలింది.

# బెంగాల్ సీఎం మమత తలకు తీవ్ర గాయం

## ఎస్ఎస్ కేఎం హాస్పటల్ కి తరలింపు



**కోల్‌కతా (ప్రశ్న న్యూస్):** పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రమాదానికి గురయ్యారు. ఆమె నుదిటిపై తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ముఖ్యమంత్రిని హుటాహుటిన సిబ్బంది ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంపై తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఎక్స్ వేదికగా తెలిపింది. ఇందుకు సంబంధించిన ఫొటోలను కూడా షేర్ చేసింది. ఆమె నుదుటిపై గాటు పడగా, ముఖంపై రక్తం కారుతున్న దృశ్యాలను ఆ ఫొటోలో కనిపించాయి. మమత ఇంట్లో గాయపడ్డారని తెలుస్తోంది. వెంటనే కోల్‌కతాలోని ఎస్ఎస్‌కేఎం ఆసుపత్రికి తరలించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. మా చైర్‌పర్సన్ మమతా బెనర్జీకి పెద్ద గాయమైందని.. ఆమె త్వరగా కోలుకోవాలని అందరూ ప్రార్థించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నట్లు టీఎంసీ ఎక్స్‌లో పేర్కొంది. మమతకు జరిగిన ప్రమాదంపై ఆయా రాజకీయ పార్టీలు వాకబు చేస్తున్నాయి. మమత ఇండియా కూటమిలో ఉన్నారు. దీంతో కూటమిలో ఉన్న పార్టీలన్నీ ఏం జరిగిందో ఆ పార్టీ నేతలను అడిగి తెలుసుకుంటున్నారు. ఇక ముఖ్యమంత్రి వీలైనంత త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సుకాంత మజుందార్ ట్వీట్ చేశారు. పూర్తి ఆరోగ్యంతో తిరిగి రావాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588